
website : www.yagnopaveetham.co.in e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు :
విడిప్రతి : రూ. 15/-
పేజీలు : 40
లోపల 8 పేజీల వధూవరుల సమాచారం కలదు.
యజ్ఞోపవీతం పాఠకులకు " శ్రావణమాసం " శుభాకాంక్షలతో....
మయూర్
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు
టాయ్‌క్లీన్
45-00
ఉచితం



## శ్రీ సాయి సమాధి శతాబ్ది ఉత్సవాల సందర్భముగా సాయిసన్నిధి పత్రిక అందిస్తున్న కానుక !

ఈ ఆఫర్ అక్టోబర్ 18 వరకు మాత్రమే.

5 సం॥రాలు సాయిసన్నిధి మాస పత్రిక చందా రూ. 950/- చెల్లించిన వారికి
శ్రీ పత్తి నారాయణరావు గారు రచించిన శ్రీ సాయి సచ్చరిత్రము పారాయణ గ్రంథం
+ బాబా కలర్ ఫోటో (రూ. 100/- విలువ చేసే) ఉచితంగా
మీకు కొరియర్ / రిజిష్టర్ పోస్టులో పంపబడును.

చిరునామా : సాయిసన్నిధి, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595 కు పంపగలరు.

SBI Online A/c. No. 30760713875 IFS Code : SBIN0012918 కు పంపవచ్చు లేదా
PAYTM - 9966250595 కు పంపవచ్చు. ఇదే నెంబరుకు మీ చిరునామా ను SMS చేయవచ్చు.

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.





=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్చరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

వార్షిక చందా రు. 200/-

3సం॥లకు రు. 580/-

5సం॥లకు రు. 950/-

జీవితచందా రు. 2,000/-

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316,కు పంపండి.

S.B.I.Online A/C No:
నెం:30186257961For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,
Paytm|: 9966250595 క పంపవచ్చు.

నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

## ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1. దేశభక్తి
2. హిందుత్వం
3. ఆస్తికత్వం
4. సదాచారాల సంరక్షణ
5. వేదాల పరిరక్షణ
6. శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

## యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును.

పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRAలో చేసి లేదా PAGE MAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,
ప్రకటనల విభాగం.


ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం






5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.


**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్




Website : www.yagnopaveetham.com email : yagnopaveetham@gmail.com



సంపుటి : 15 (9) ఆగష్టు - 2018 సంచిక : 06


పత్రిక అంటే- నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదిగా కాక, స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి. అలాంటి వారిని సమీకరించు కోవాలి. (15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు. సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన ధన్యజీవి.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | : 5 |
| సెప్టెంబరు ముహుర్తాలు,సెప్టెంబరు,అక్టోబరు,నవంబరు | |
| నెలల పండుగలు,సెలవలు | : 6 |
| శ్రావణమాస ప్రాశస్త్యము | : 7 |
| సంఘాలు పురుగుతున్నాయి,నాయకులు పెరుగుతున్నారు | |
| మరి సమస్యలకు పరిష్కారాలు ఏవి? | : 8 |
| సుప్రీంకోర్టులో జరిగిన సంఘటన | : 9 |
| ఆనందసూర్యపై ఆందోళనలు ఆగవా? | : 10 |
| ఈనాలుగేళ్ళకాలంలో చంద్రబాబు అర్చకులను కష్టపెట్టిందేకానీ | |
| ఆనందింపజేసింది ఎక్కడ? | : 11 |
| వార్తలు | : 12,నుండి 15వరకు |
| బ్రాహ్మణ ఔన్నత్యము- శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 16 |
| వార్తలు | : 17 |
| సాష్టాంగ నమస్కారము | : 18 |
| శ్రుతి,స్మృతి పురాణ ఇతిహాసములు | : 19 |
| కాకికి పిండం ఎందుకు పెడతారో తెలుసా? | : 20 |
| పెళ్ళికూతిరి మెడలో ఎందుకు మంగళసూత్రాలు కడతారో తెలుసా? | |
| వికాసమంత్రాలు. | : 21 |
| ధారావాహికం:ఉపనిషద్కథలు-అశ్వపతి | : 22,23 |
| ధారావాహికం: వ్యక్తిత్వ వికాసం-చోరుడు కానివాడెవ్వరు? | : 24 |
| ధారావాహికం: మహనీయులు విజయకృష్ణగోస్వామి | : 25 |
| ధారావాహికం: మహిళాపేజి:-తులసిమొక్క | : 26 |
| ధారావాహికం:ఆరోగ్య యజ్ఞం-జపాన్ పరిశోధన వివరాలు | : 27 |
| ధారావాహికం:చిన్నారుల పేజి-శ్రీకృష్ణలీలలు | : 28 |
| ఆగష్టు నెల రాశిఫలాలు | : 29,30 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 31నుండి |


**యజ్ఞోపవీతం పాఠకులకు మరియు ప్రకటనకర్తలకు శ్రావణమాస శుభాకాంక్షలు!**


గమనిక: ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి ప్రచురకర్తకు గానీ,సంపాదకునికి గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము -సంపాదకులు

# యజ్ఞ లేఖలు

గౌరవనీయులైన ఎడిటర్‌గారికి యజ్ఞోపవీతం మాసపత్రికలో బ్రాహ్మణ సత్రముల వివరాలు తెలపండి. మరియు ధర్మసందేహాలకు సమాధాన శీర్షికను పునర్దరించగలరు. **-డి. యస్. కె. మోహన్, ఎనికేపాడు, విజయవాడ రూరల్.**

గౌరవనీయులైన సంపాదకుల మహాశయులకు, నమస్కారములు. బ్రాహ్మణులకు ఉపయుక్తమైన ఎన్నో విషయలాను తమరు ప్రచురిస్తున్నారు. చాలా సంతోషం. **- కె. టి. యన్. శర్మ, విజయనగరం.**

సంపాదకులకు, మీరు ప్రచురించే వ్యాసాలు చాలా ఏపయోగపడుతున్నాయి. బ్రాహ్మణ స్త్రీలు ఆచరించవలసిన పద్ధతులు, ఆచారవ్యవహారలను గురించి కూడా తెలుపగలరు **-శ్రీమతి ఏ. ఉదయలక్ష్మి, సత్యనారాయణపురం, విజయవాడ.**

శ్రీమల్లిక్‌గారికి నమస్కారములు. మీ సంపాదకీయాలు బాగుంటున్నాయి. కానీ మనవారిలో చైతన్యం కలుగకపోవడం శోచనీయం. అయినా మీరు నిరుత్సాహపడకుండా తగు సూచనలు సంపాదకీయంలో పొందుపర్చగలరు. **-యం. విజయకాంత్, మెదక్.**

ఎడిటర్‌గారికి, నమస్తే! మీరు ప్రచురిస్తున్న ఉద్యోగ సమాచారం ఎందరు చదువుతున్నారో చూడండి. ఆ పేజీలో ఆ సమాచారం కంటే ఉపయోగపడే మంచి విషయాలు ప్రచురించాలని మనవి **-జి. సాయికుమార్, హైదరాబాద్.**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ. సుదర్శనరావు, మియాపూర్, హైదరాబాద్, సెల్: 9963203924
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ, ఫత్తేనగర్, హైదరాబాద్, సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం, ఉండి, సెల్: 9292659347, 8816276614.
శ్రీచీమలమత్తి వెంకట సుబ్బారావు, ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు, నరసరావుపేట, సెల్: 9247332807, 08647-231580.
శ్రీ యం. సుబ్రహ్మణ్యశర్మ, రైల్వేకోడూరు, కడపజిల్లా, సెల్: 7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు, నెల్లూరు, సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య, దుర్గి, గుంటూరుజిల్లా, సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి), సోమశిల, నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్, విజయనగరం, సెల్: 9849434509/7396560574.
శ్రీ కె. కృష్ణకిషోర్, ధర్మవరం, అనంతపురం జిల్లా, సెల్: 9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు, కానాల, కర్నూలుజిల్లా, సెల్: 8978328266.
శ్రీవి. రమేష్‌శర్మ, విజయపురం, చిత్తూరుజిల్లా, సెల్: 8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ, తోప్రాన్, మెదక్‌జిల్లా, సెల్: 9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర, కనిగిరి, ప్రకాశంజిల్లా, సెల్: 9912309893.
శ్రీఅన్నవరం సత్యనారాయణరావు, నెల్లూరు, సెల్: 9000744463
శ్రీఇసకపల్లి నాగరాజు, అద్దంకి, ప్రకాశం జిల్లా, సెల్: 9700042625.

***గమనిక:*** **ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్: 9966250595 ను సంప్రదించగలరు. 2పాస్ పోర్టుసైజు ఫోటోలు, బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటీ కార్డు, ఒక బ్యానర్, రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ, యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.**

## యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి, వార్షిక చందాలు ఇక్కడ చెల్లించవచ్చు.

హైదరాబాద్‌లో - శ్రీఏ. సుదర్శనరావు, మియాపూర్, హైదరాబాద్, సెల్: 9963203924.
హైదరాబాద్‌లో - చందానగర్, హైదరాబాద్, సెల్: 7702221053.
తమిళనాడులో - పోరూరు, మద్రాసు, సెల్: 9500039386.
నెల్లూరులో- శ్రీకామేశ్వరప్రసాద్-సెల్: 9492933026, 8309768129.
ఒంగోలులో -ఖద్దర్‌రోడ్ సెల్: 8886133123.
వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

**జులై నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు**

మా నెల్లూరు ప్రతినిధి శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు, నెల్లూరు -2వార్షిక చందాలు
మా ఉండి ప్రతినిధి శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం, ఉండి - 1వార్షిక చందాలు.
మా కనిగిరి ప్రతినిధి శ్రీ లోకా రమేష్‌చంద్ర - 2 వార్షిక చందాలు
మా ఆత్మీయులు శ్రీఏ. వెంకటకృష్ణయ్య, నరసాపురం -ఒక వార్షిక చందా.


## యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -

S.B.I.Online A/C No:
నెం: 30186257961 For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం: 36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,
పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు లేదా

**Paytm** ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/ చెక్కులు యజ్ఞోపవీతం, మార్కాపురం పేరుతో పంపవచ్చు. లేదా ఓరుగంటి అశ్వద్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం. 3038427696, మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు 9440458966 కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి, మీచిరునామా పంపండి! -సంపాదకులు

***గమనిక:***- యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలు ఒక కార్డుపై వ్రాస్తే ప్రచురిస్తాము.

గాయత్రీ యంత్రము






## సంపాదకీయం

# హిందువులందరూ సిగ్గుపడాలి !!

**శ్రీ** పరిపూర్ణానంద స్వామి నగర బహిష్కరణ చేసిన తెలంగాణ ప్రభుత్వం పట్ల తీవ్రనిరసనలు జరపనందుకు యావత్ హిందువులందరూ సిగ్గు పడాలి. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలో ఈ ఘటన జరిగినందున తెలంగాణ హిందువులు,అక్కడి ధార్మిక సంఘాలు,భారతీయ జనతాపార్టీవారు పెద్దఎత్తున నిరసనలు,ఆందోళనలు చేయవల్సి ఉండగా వారు విషయాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడం శోచనీయమైన విషయం.

కత్తి మహేష్ అనేవ్యక్తి సీతాదేవిపట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై శ్రీపరిపూర్ణానంద స్వామీజీ ఆవేదనచెందుతూ కత్తిమహేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళన జరిపితే మహేష్‌ను హైదరాబాద్ నగర బహిష్కర చేశారు. హిందువులందరూ ఆనందపడ్డారు. భవిష్యత్తులో మరెవరూ హిందువుల మనోభావాలను దెబ్బతీయరనే ఆత్మస్థైర్యం కలిగింది. మహేష్ నగర బహిష్కరణ జరిగిన వెంటనే నాస్తికులు,కొందరు కమ్యునిష్టునేతలు తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దీంతో ఎప్పుడో శ్రీపరిపూర్ణానంద తన ఉపన్యాసంలో అన్యమత మనోభావాలను దెబ్బతీసేలా ప్రసంగించారని ఒక సాకు చూపి ఆయన్నూ నగర బహిష్కరణ చేశారు.

తెలంగాణ ప్రభుత్వంలో ఒక హిందువు,ధార్మికుడైన కే.సి.ఆర్ పరిపూర్ణానంద స్వామిని నగర బహిష్కరణ చేయడం తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ చర్యకు హిందువులందరూ ఏకత్రాటిపై ఖండించడమేగాక, తీవ్ర ఆందోళనలు జరుపుతారని భావించాం కానీ హిందువులెవరూ పెద్దగా ఈ విషయంలో స్పంధించలేదనే చెప్పాలి.స్పంధించి ఉంటే తెలంగాణాలోనే కాదు యావత్ భారతదేశంలో పెద్ద విషయంగా పరిగణించబడేది. జాతీయ మీడియా కూడా తీవ్రంగా స్పంధించి ఉండేది. మనధౌర్భాగ్యం మనకు ఉన్న తెలుగు ఛానళ్ళలో టి.వి.9, ఏ.బి.యన్ ఆంధ్రజ్యోతి,నాస్తికులకు చేరువకాగా,మిగతా ఛానళ్ళు మొక్కుబడిగా చూపించి వదిలేశారు.

స్వామి పరిపూర్ణానంద ఆయన స్వార్ధం కోసం మాట్లాడారా? ఆయన్ను నగర బహిష్కరణ చేయుటకు ఆయనేమైనా తీవ్రవాదా? ఎందరెందరో ముసల్మాను నేతలు, భారతదేశాన్ని, హిందూ మతాన్ని,హిందూమత దేవతల్ని,హిందూమత సాంప్రదాయాల్ని,మత ఆచారాల్ని హేళనచేసినవారు, విమర్శించివారు అనేకులు ఉన్నారు. కానీ వారిపై ఏ ప్రభుత్వాలు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. భారత జనాభాలో 80శాతం మంది ఉన్న హిందువులు జీవిస్తున్న ఈదేశంలో ఇంత వివక్ష చూపడం సాహసచర్య కాదా! ఈ రోజు స్వామిజీని ఒక్కరిగా చేసి వదిలేస్తే రేపటితరానికి మిగిలే హిందూ ధార్మికులు ఉంటారా?భారతీయ పరిపాలిత ఈ దేశంలో హిందువులకు,అదీ స్వామీజీకి జరిగిన నగరబహిష్కరణ సిగ్గుచేటుకాదా! హిందూమత వాదనను వినిపించిన స్వామీజీకి తోటి స్వామీజీల తోడ్పాటు ఇదేనా? ఒక్కసారి హిందువుగా పుట్టినందుకు గర్వించాలా? సిగ్గుపడాలా? ఆలోచించండి మహాశయా!



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు **yagnopaveetham@gmail.com** పంపండి!



# సెప్టెంబర్ నెల ముహుర్తాలు అక్టోబర్,నవంబర్ నెలల,పండుగలు,

పంచాంగకర్త
డా॥శంకరమంచి

## సెప్టెంబరు 2018

2వతేది ఆదివారం: శ్రావణ బహుళ అష్టమి రోహిణి మేష రా.9.58 వ్యాపారం.

3వతేది సోమవారం: శ్రావణ బహుళ నవమి మృగశిర మేష రా. 9.54-వ్యాపారం.
శ్రావణ బహుళ అష్టమి రోహిణి తుల.ఉ.10. 55 -వ్యాపారం.

6వతేది గురవారం: శ్రావణ బహుళ ద్వాదశి పుష్యమి మేష రా.9.43.వ్యాపారం.
శ్రావణ బహుళ ఏకాదశి పునర్వసు కన్యఉ. 7.52 వివాహం, వ్యాపారం.
శ్రావణ బహుళ ఏకాదశి పునర్వసు వృశ్చిక ఉ.11.42 వివాహం.
శ్రావణ బహుళ ద్వాదశి పుష్యమి మీన రా. 7.20 వ్యాపారం.

7వతేది. శుక్రవారం: శ్రావణ బహుళ ద్వాదశి పుష్యమి కన్య ఉ. 7.48 వ్యాపారం, అన్న ప్రాశన.
శ్రావణ బహుళ త్రయోదశి పుష్యమి తుల ఉ.10.39 వ్యాపారం.

**భాద్రపదమాసం 10-9-2018 నుండి 9-10-2018 వరకు సెప్టెంబరు 2018**

12వతేది బుధవారం-: భాద్రపద శుద్ధ చవితి చిత్ర మేష రా.9.19 వ్యాపారం.
భాద్రపద శుద్ధ తదియ చిత్ర కన్య ఉ.7.28 వ్యాపారం, అన్న ప్రాశన.
భాద్రపద శుద్ధ చవితి మీన సా.6.57 వ్యాపారం.

13వతేది గురువారం : భాద్రపద శద్ధ పంచమి స్వాతి మేష రా. 9.15 వ్యాపారం.
భాద్రపద శుద్ధ పంచమి స్వాతి మీన సా. 6.53 వ్యాపారం.

15వతేది శనివారం : భాద్రపద శుద్ధ సప్తమి అనురాధ మేష రా. 9.07 వ్యాపారం.
భాద్రపద శుద్ధ షష్ఠి అనురాధ తుల ఉ.10.08 వ్యాపారం.
భాద్రపద శుద్ధ సప్తమి అనురాధ మీన సా. 6.45 వ్యాపారం.

17వ తేది సోమవారం: భాదప్రద శుద్ధ నవమి మూల మేష రా.8.59 వ్యాపారం.
భాద్రపద శుద్ధ అష్టమి మూల తుల ఉ.10.00 వ్యాపారం.

19వ తేది బుధవారం: భాద్రపద శుద్ధ దశమి ఉత్తరాషాఢ మేష రా.8.51 వ్యాపారం.
భాద్రపద శుద్ధ దశమి ఉత్తరాషాడ వృశ్చిక ఉ.10.50 అన్నప్రాశన.

21వ తేదిశుక్రవారం: భాద్రపద శుద్ధ ద్వాదశి శ్రవణం తుల ఉ.9.44 వ్యాపారం.
భాద్రపద శుద్ధ ద్వాదశి శ్రవణం వృశ్చిక ఉ.10.43 అన్న ప్రాశన.

22వతేది శనివారం: భాద్రపద శుద్ధ త్రయోదశి శతభిషం మేష రా.8.39 వ్యాపారం.
భాద్రపద శుద్ధ త్రయోదశి ధనిష్ఠ తుల ఉ.9.40 వ్యాపారం.

23వతేది ఆదివారం: భాద్రపద శుద్ధ చతుర్దశి శతభిషం మేష రా.8.36 వ్యాపారం.
భాద్రపద శుద్ధ చతుర్దశి శతభిషం వృశ్చిక ఉ.10.35 అన్న ప్రాశన.

26వ తేది బుధవారం: భాద్రపద బహుళ విదియ రేవతి వృషభ రా.9.47 వ్యాపారం.
భాద్రపద బహుళ విదియ రేవతి తుల ఉ.10.19 అన్నప్రాశన.

27వ తేది గురువారం: భాద్రపద బహుళ తదియ అశ్విని మేష రా.8.16 వ్యాపారం.

30వ తేది ఆదివారం: భాద్రపద బహుళ షష్ఠి రోహిణి వృషభ రా.9.31 వ్యాపారం.
భాద్రపద బహుళ షష్ఠి రోహిణి వృశ్చిక ఉ.10.03 అన్న ప్రాశన.

**సెప్టెంబరునెలపండుగలు,సెలవలు**

2వతేది స్మార్తమధ్వ శ్రీకృష్ణాష్టమి
5వతేది టీయర్స్ డే
8వతేది మాసశివరాత్రి
12వతేది వరాహ జయంతి
13వతేది వినాయక చతుర్థి
14వతేది ఋషిపంచమి,ఉత్తరకార్తె
21వతేది మొహరం.
22వతేది శని త్రయోదశి
23వతేది అనంతపద్మనాభ్రువతం.
25వతేది మహాలయ తద్దె
28వతేది సంకష్టహార చతుర్థి

**అక్టోబరునెలపండుగలు,సెలవలు**

2వతేది మహాత్మాగాంధి జయంతి.
7వతేది మాసశివరాత్రి
8వతేది మహాలయ అమావాస్య
10వతేది దేవీనవరాత్రులు ప్రారంభం
11వతేది భీమానది పుష్కరాలు
18వతేది విజయదశమి
21వతేది శుక్రమూఢమి
31వతేది శుక్రమూఢమి త్యాగం.

**నవంబరునెలపండుగలు,సెలవలు**

4వతేది ధన్వంతరి జయంతి
5వతేది ధన త్రయోదశి,మాసశివరాత్రి
6వతేది నరకచతుర్ధశి,విశాఖ కార్తె
7వతేది దీపావళి,శ్రీమహాలక్ష్మీపూజ
కేదార వ్రతం
8వతేది ఆకాశదీప ప్రారంభం
11వతేది నాగులచవితి
12వతేది నాగపంచమి,
గురుమూఢమి ప్రారంభం
14వతేది బాలల దినోత్సవం,
యాజ్ఞవల్క్య జయంతి
20వతేది చాతుర్మాస్య వ్రత సమాప్తి
21వతేది మిలాద్-ఉన్-నబి
23వతేది కార్తికపౌర్ణమి
పుట్టపర్తిసాయిబాబా జయంతి
గురునానక్ జయంతి
26వతేదిన సంకటహార చతుర్ధశి

**మంచి విషయాలను విని ప్రయోజనం లేదు,వాటిని ఆచరించినప్పుడే ఆనందం,పరమార్ధం కలుగుతుంది.**

# శ్రావణమాస ప్రాశస్త్యము



శ్రావణమాసం ఆధ్యాత్మికంగా లక్ష్మీప్రదమైన మాసం. ఈ మాసం లక్ష్మీదేవిని ఆరాధించేవారికి సకల సంపదలు చేకూరుతాయి. ఇంకా వరలక్ష్మీవ్రతం ఆచరించే వారికి కోరిన కోరికలు నెరవేరడంతో పాటు శుభ ఫలితాలను ఆ లక్ష్మీ మాత అనుగ్రహిస్తుంది. సోమ, శుక్రవారం.....లక్ష్మీదేవికి ఇష్టమైన రోజులు. ఆరోజుల్లో పొద్దున,సాయంత్రం దీపారాధన చేయడం దీర్ఘసుమంగళీ ప్రాప్తంతో పాటు అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుంది. అలాగే శ్రావణ అష్టమి, నవమి, ఏకాదశి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య పూర్ణిమ వంటి తిథులు లక్ష్మీపూజకు శ్రేష్ఠమైనవని.

భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో **'శ్రావణ మాసం'** అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ మాసంలో అందరి ఇళ్లు మామిడి తోరణాలు, పసుపు గడపలతో, ముత్తైదువుల రాకపోకలతో కళ కళలాడుతూ ఉంటాయి. ఈ మాసంలో ముఖ్యమయినవి శ్రీ వరలక్ష్మీవ్రతం మరియు శ్రీ మంగళ గౌరీ వ్రతం. శ్రావణ మాసంలో వచ్చే నాలుగు మంగళవారాలు మంగళ గౌరీని పూజించాలి. పార్వతి దేవికి మరొక పేరు (గౌరీ) **మంగళ గౌరీ.** ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు సౌభాగ్యకరమైన **"ఐదవతనం"** కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రతాన్ని గురించి స్వయంగా శ్రీ కృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి.

ఒకసారి ద్రౌపది శ్రీ కృష్ణుని వద్దకు వెళ్లి **"అన్నా! మహిళలకు వైధవ్యాన్ని కలిగించని వ్రతం ఏదైనా ఉంటే చెప్పు"** మని అడగ్గా, శ్రీ కృష్ణుడు వెంటనే **"మంగళగౌరీదేవి మహాదేవత. ఆది పరాశక్తియే మంగళగౌరీగా ప్రసిద్ధి చెందింది. త్రిపురాసుర సంహార సమయంలో పరమశివుడు మంగళ గౌరీదేవిని పూజించి విజయం సాధించాడు. అంగారకుడు మంగళగౌరీ దేవిని పూజించి గ్రహరాజై, మంగళవారానికి అధిపతిగా వెలుగొందుతున్నాడు. ఆ మంగళగౌరీని పూజిస్తూ, శ్రావణ మాస మంగళవారాలలో వ్రతాన్ని ఆచరించినట్లయితే వైధవ్యం ప్రాప్తించదు. ఈ వ్రతాన్ని ఆచరించినవారు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారు**–అని చెప్పాడని పురాణ కథనం. పురాణకాలం నుంచీ ఈ వ్రతం ఆచరణలో ఉన్నట్లు తెలుస్తోంది.

---

## ఈ 4 మంత్రాలను రోజూ పఠిస్తే మీకు అంతా శుభమే జరుగుతుంది తెలుసా..?

నేడు ఎక్కడ చూసినా ప్రతి ఒక్కరిదీ ఉరుకుల పరుగుల బిజీ జీవితం అయిపోయింది. నిత్యం ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. రోజూ అనేక సందర్భాల్లో అనేక సంఘటనల్లో మానసిక సంఘర్షణలకు లోనవుతున్నారు. దీంతో డిప్రెషన్ బారిన పడి, ప్రాణాలను బలవంతంగా తీసుకుంటున్నారు. అయితే కింద చెప్పిన విధంగా 4 మంత్రాలను నిత్యం చదువుతూ ధ్యానం చేస్తే, దాంతో మీకు ఒత్తిడి డిప్రెషన్ బారి నుంచి ఇట్టే బయట పడవచ్చు. మరి ఆ మంత్రాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా....!

**1వ మంత్రం......**

*సర్వ బాధా ప్రశ్మనమ్ త్రైలోక్య స్యాఖిలేశ్వరి*
*ఏవమేవ్ త్వయ కార్యమస్మద్దైరి వినాశనమ్*
*సర్వ బాధా విర్మిర్ముక్తో ధన్‌ధాన్యసుతాన్విత్*
*మనుష్యో మత్ప్రసాదేన భవిష్యతి న సంశ్య*

**2వ మంత్రం....**

*సర్వ బాధా ప్రశ్మనమ్ త్రైలోకస్యార్విలేశ్వరి*
*ఏవమేవ్ త్వయా కార్యస్మద్వైరివినాశనమ్*
*ఓం నమశ్చండికాయై*

**3వ మంత్రం.....** *ఓం హంస:హంస:*

**4వ మంత్రం.**

***కాళి కాళి మహాకాళి, మనోస్తుత హన హన***
***దహ దహ శూలం త్రిశూలేన హోం ఫట్ స్వాహా***

**పైన చెప్పిన నాలుగు మంత్రాలను రోజూ పఠిస్తూ ధ్యానం చేయాలి. ఈమంత్రాలను బాధ నివారక మంత్రాలు అని పిలుస్తారు. వీటిని పఠించడం వల్ల అన్ని బాధలు,ఒత్తిడి తొలగిపోవడంతోపాటు సంతోషంగా ఉంటారట. సంపద బాగా కలుగుతుందట. ఆయురారోగ్యాలతో జీవిస్తారట.**

**పరులను నిందించటాన్ని మించిన పాపం మరొకటి లేదు.**

# సంఘాలు పెరుగుతున్నాయి,నాయకులూ పెరుగుతున్నారు. కానీ బ్రాహ్మణుల సమస్యలకు పరిష్కారాలేవి? ఆ సంఘాల మధ్య-సంఘ నాయకుల మధ్య సమన్వయమేది?

భారతదేశంలో క్రిందిస్థాయి ఉద్యోగుల నుండి అన్ని కులాలకు, మతాలకు సంఘాలు ఉన్నాయి. వారు ఆయా వర్గాలకోసం,వారి సమస్యలకోసం అహర్నిశలూ కృషిచేస్తూనే ఉంటారు తగు ఫలాలు అందుకొంటూనే ఉన్నారు. ఎటొచ్చీ మన బ్రాహ్మణులకే సంఘాలు ఉంటే ఆ సంఘాల హొదాలతో వ్యక్తిగతంగా వారు సంఘంలో గుర్తింపు కోసం తప్ప, ఆయా సంఘాలకు న్యాయం చేకూర్చేందుకు కృషిచేయడంలేకపోతున్నారనే చెప్పాలి.

ఉభయ రాష్ట్రాలలో రాష్ట్రస్థాయిలో అనేక బ్రాహ్మణ సంఘాలు ఉన్నాయి. ఇంకా చాలా సంఘాలు పుడుతూనే ఉన్నాయి. కానీ సంఘ పరంగా ఇవి సాధించాం అని చెప్పుకోవాడానికి ఒక్కటీ లేదనే చెప్పాలి.అయితే గతంలో బ్రాహ్మణులు బిడియంగా ఉండేవారు ఇపుడు ఆయా సంఘాలలో హొదాలు వస్తున్నాయని బయటికి వచ్చి ఫ్లెక్సీలు,కరపత్రాలు ,వాట్సాప్‌లలో,పత్రికల్లో ప్రచారానికి వినియోగించుకుంటూ వారు ఒక నాయకునిగా ఎదుగుతున్నారు. అయితే సంఘపరంగా ఒక జటిలమైన సమస్య వస్తే ఇక కనుచూపుమేరలో కనిపించరు కొందరు.కొందరు పత్రికలకు,మీడియాకే పరిమితవుతున్నవారు కొందరు ఉన్నారు. ఇంతెందుకు ఉభయ రాష్ట్రాల్లో బ్రాహ్మణ సమస్యలివి. తక్షణం పరిష్కరించండి అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రులకు విన్నవించిన పాపాన పోలేదు. ఇక వీరు ఆందోళనలు చేసి సమస్యలు ఎలా తీర్చగలరు చెప్పండి.

యజ్ఞోపవీతంలో సంపాదకులు ఎపుడూ మమ్మల్ని విమర్శిస్తారు ఏంటండి – అని కొందరు మమ్మల్నీ విమర్శించవచ్చు తప్పులేదు. అయితే మేము పత్రిక పెట్టిందే బ్రాహ్మణ చైతన్యం కోసమే అనేది గుర్తించాలి.నిద్రాణమైన వ్యక్తులను,సంఘాలను చైతన్య పరచటం కోసమే కృషిచేస్తున్నాము. అన్యులతో పోటీపడలేకపోతున్నాం అనేదే మా బాధ. ప్రతి సంఘం వారు సంఘంలో తమ పాత్రకు అనుగుణంగా బ్రాహ్మణ సమస్యలపై దృష్టిపెట్టి వాటికోసం కృషిచేసి సాధించాలని కోరుతున్నాం.

ఇపుడు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న సంఘాలు చాలవన్నట్లు మరో మూడు తాజాగా రాష్ట్రస్థాయి సంఘాలు ఏర్పాటు చేశాయి. మంచిదే. ఎక్కడి సమస్యలు అక్కడ పరిష్కరింపబడితే సంతోషమే. కానీ అలా పరిష్కరింపబడడం లేదు. కేవలం మీడియాకే పరిమితమవుతున్నాయి. కానీ సమస్యలు పరిష్కరిపబడటం లేదు. ఇదే మా ఆవేదన.

ఇటీవల రాయలసీమలో ఒక రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘం ఏర్పాటయ్యింది. కాగా గుంటూరులో మరో బ్రాహ్మణ సంఘం ఏర్పడింది. మరో సంఘం ప్రకాశంజిల్లాలో రిజిష్టర్ కాబడింది. ఇవి కొత్తవి. ఇవి కాకుండా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం అనే ఒకే పేరుతో రెండు సంఘాలు,చైతన్య సంఘం పేరుతో ఒకటి. హైదరాబాద్‌లో రిజిష్టర్ కాబడిన తెలుగు బ్రాహ్మణ సంఘటన ఆనందసూర్యది మరొకటి,బ్రాహ్మణ పరిషత్ పేరుతో మరొకటి,ఇలా చెప్పుకొంటూ పోతే అనేక సంఘాలు ఏర్పడ్డాయి. ఇంకా ఏర్పాటు కానున్నాయి. ఇన్ని సంఘాలు ఉన్నాయి కదా! వీరందరూ కామన్ అజెండా పెట్టుకొని సమస్యలు ఎందుకు పరిష్కరించరు అనేదే మాబాధ. అగ్రవర్ణాలమన్న మనం ఈరోజు అణగద్రొక్కబడుతున్నాం.

త్వరలో ఎన్నికలు వస్తున్నాయి.మనవారు బలంగా ఉన్న నియోజకవర్గాలను గుర్తించి,ఆయా ప్రాంతాలలో ధనబలం,కులబలంతోపాటు పలు కులాలవారితో సత్సంబంధాలు కలిగిన బ్రాహ్మణులను గుర్తించాలి. ఆయా ప్రాంతాల్లో అన్ని పార్టీల నుండి ఆయా ప్రాంతాలలో పార్టీ టిక్కెట్లు పొందేలా చూడాలి. ఎవరు నిలబడ్డా బ్రాహ్మణుడే ఆయా నియోజకవర్గాల్లో గెలిచేలా వ్యూహరచన చేయాలి. బలమైన వ్యక్తికి వివిధ బ్రాహ్మణ సంఘాలవారు అన్నిరకాల ఆర్థికంగా, సహకరించాలి. ఇదే ప్రస్తుతం మన కామన్ అజెండా కావాలి. ఈ దిశన మనం ఇప్పటి నుండే ఒక సమన్వయకమిటీ ద్వారా మనం అడుగులు వేస్తూ పరుగున లక్ష్యాన్ని సాధించాలి.జై బ్రాహ్మణ్! జై జై బ్రాహ్మిణ్!! -**ఓరుగంటి మల్లిక్,సంపాదకులు.**

**అనేక సమస్యలకు,చిక్కులకు మౌనమే దివ్య ఔషధం వంటిది.**

# మే 11వతేదీన సుప్రీంకోర్టులో జరిగిన సంభాషణ ఇది... చదవండి! ఆలోచించండి !

అనుపమ్‌ఖేర్ గారి ప్రశ్నలను విని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు నిర్ఘాంతపోయారు . మేనెల 11వతేదీ నుంచి తీన్‌తలాక్ కేసుపై విచారణకోసం ఐదుగురు న్యామూర్తుల జట్టు కూర్చున్నారు. విచారణ మొదటిరోజు కోర్టువారన్నారు.“ **ఒక వేళ తీన్ తలాక్ విషయం ఇస్లాం మత పరమైనదైతే అందులో మేము వేలుపెట్టము అని ఆ మాటకు బాలివుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ చాలా తీక్షణమైన పదజాలం వాడుతూ ఈ విధంగా అన్నారు.**


సరే మిలార్డ్, మీరు మతం విషయంలో వేలు పెట్టదలచుకోలేదు. **అటువంటప్పుడు జల్లికట్టు,ఉట్టి కొట్టడం,గోహత్య,రామమందిరం వంటి ఎన్నో హిందువుల విషయాలలో మీరు నిస్సంకోచంగా వేలు పెడుతున్నారే! ఏ...హిందువులది మీకు మతమనిపించదా? లేదా ముస్లీముల బెదిరింపులకు దడుచుకుంటున్నారా? మీరు ఖురాన్‌లో వ్రాసి ఉన్నందువల్ల తీన్‌తలాక్‌ని ఒప్పుకున్నట్లయితే పురాణంలో వ్రాసివున్నట్లు రాముడు అయోధ్యలో పుట్టాడని ఎందుకు ఒప్పుకోరు? మాకు కాస్త చెప్పండి.** – దేశమంతా తెలుసుకోవాలని అనుకుంటున్నారు. **ఆవు మాంసం తినటం,తికనపోవటం వారి ఇష్టంపై వదిలేయాలి.కానీ పందిమాంసం మాత్రం వారు తినరే? ఎందుకంటే అది వారి మతానికి విరుద్ధం. శని శింగణాపూర్ మందిరంలో ఆడవారిని రానివ్వకపోవడం ఆడవారిపై అణచివేత,అన్యాయం.కానీ హాజీ అలీ దర్గాలో మహిళలను రానివ్వకపోవడం వారి మతంలో లోపలి విషయమా? పరదా పద్ధతి సామాజిక కురీతి. కానీ బుర్ఖా వారి మతంలో అంతర్భాగమా? జల్లికట్టులో జంతువులపై అన్యాయం జరుగుతుంది. కానీ బక్రీదువేళ బలులు ఇవ్వటం ఇస్లాం మతంలో గొప్ప విషయమా? ఉట్టికొట్టడం ఒక భయంకర ఆట.కానీ ఇమాం హుసేన్ స్మృతిలో కత్తుల ఆట వారి మతం విషయమా? శివలింగంపై పాలుపోయటం పాలు వృధాచేయటం. కానీ సమాధులపై శాలువలు కప్పటంవల్ల కోరికలు,మొక్కులు తీరతాయా? మేమిద్దరం,మాకిద్దరు అనేది మాకోసం కుటుంబ నియంత్రణం. కానీ వాళ్ళు క్రిమికీటకాదుల్లా పిల్లలను కనిపారేయటం అల్లా చేసిన నియమమా?**

**ఓ భారతదేశమా, నిన్ను ముక్కలు చేస్తాం అనటం వాక్ స్వాతంత్ర్యం. దీనివల్ల దేశానికి ఏ ప్రమాదం లేదు.అదే వందేమాతరం అనమంటే ఇస్లాంకు ప్రమాదం వచ్చేస్తున్నదా? సైనికులపై రాళ్ళు రువ్వేవారు మాత్రం దారితప్పిన యువత.కానీ తన రక్షణం కోసం చర్య తీసుకునే సైనికులు మాత్రం మానవాధికారాల శత్రువులా? ఒక్క దర్గాహ్‌పై బాంబు విస్ఫోటనం జరిగితే హిందూ ఉగ్రవాదులు అనేమాట పాతుకపోయింది. మరి ప్రతీరోజూ ఎక్కడంటే అక్కడ బాంబులు పేల్చేవారు ఆ ఉగ్రవాదులకు మాత్రం మతం లేదా? ఏంటీ మీడియా దేశానికి తెచ్చిన పరిస్థితి? ఏం దుస్థితి తెచ్చారు ఈ సెక్యులర్ జడ్జిలు! ఒకవేళ సమాజంలో అసమానత్వం రూపుమాపాలంటే సమాన భావంతో చూడటం మొదలు పెట్టాలి.**

భారత్ మాతాకీ జై! జైహింద్! (ఇది వివిధ గ్రూపుల్లో వచ్చిన వాట్సాప్ విషయం)●



కాంచీపురంలోని కంచిపీఠంలో శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారి మైనంతో తయారుచేసిన బొమ్మ ఇది. ఇది ఇటీవల ఆవవిష్కరింపబడింది.



# ఆనందసూర్యపై ఆందోళనలు ఆగవా?



ఆనందసూర్యపై ఆందోళనలు ఆగవా? అరే! అలా అంటారేమిటండి! భలేవారు సార్ మీరు! ఆయన ప్రవర్తన అలాంటిది. మేము ఆందోళన చేయకుండా ఉండమంటారా? అని అనకండి. ఆయనంటే......వదిలేయండి. మనకైనా అది ఉండాలి కదా...! అది అంటే... ఏమిటిసార్?

ఇక అసలు విషయానికి వద్దాం. ఆయన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి తీసుకున్న మూడునెలలకే అసమ్మది సెగ మొదలైంది. ఆ సెగ ఇప్పటికి ఆయన ఏడాది పదవీకాలం పూర్తిచేసినా ఆగలేదు. ఇంకా పెరిగిపోతుంది. "సీతయ్య ఎవరి మాట వినడు" వింటే ఇలా ఉండదు. అదే ఆయన స్టైల్‌మరి. ఆయన ఏది చేసినా వార్తే మరి. తెలంగాణాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న "రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన" అధ్యక్షునిగా,ఆ సంఘ సభ్యత్వానికి కార్పొరేషన్ ఛైర్మన్ హోదాలో చేసిన కృషి అమోఘమైనది. పలు విమర్శలకు నోచుకున్నది. నియోజకవర్గవారి ఉన్న సమన్వయకర్తలను తొలగించి, వారికి ఇవ్వాల్సిన డబ్బును ఉష్‌కాకి అనిపించారు. మండలాలకు సమన్వయకర్తలను ఏర్పాటుచేస్తున్నానని,ఉచితంగా పనిచేశావారు రండని ఆన్‌లైన్‌లో ఆహ్వానించి,తీరా ఆన్‌లైన్‌లో పెట్టుకుంటే ఏదో హోదా వస్తుందని ఆశించినవారికి ఆశాభంగం చేసిన ఘనత వీరిది.

తన బ్రాహ్మణ సంఘటనలో సభ్యత్వం ఉన్నవారికే చైతన్య ఋణాలు అందించారన్న ఆరోపణలు తీవ్ర స్థాయిలో జరిగాయి. అసలే గుట్టలు గుట్టలుగా చైతన్య ఋణాలు పెండింగులో ఉంటే ఆయన తన అనుయాయులకు చైతన్య తరుపున ఋణాలు,సబ్సిడీ ఇచ్చేందుకు కృషిసలిపిన వ్యక్తి అనే ఆరోపణలూ ఉన్నాయి. జిల్లా స్థాయి సమన్వయకర్తల స్థాయిని పార్లమెంటు నియోజకవర్గంలో కుదించి, పోనీ 25 పార్లమెంటు నియోజకవర్గాల్లోనే నియమించారా అంటే అదీకాదు. తన ఇష్టానుసారం తన మనుషులను నియమించుకున్నారు. జనాభాసర్వే ఒక ఛాలెంజ్‌గా ఐ.వై.ఆర్ తీసుకుంటే దాన్ని అటకెక్కించిన ఘనత వీరిది.


ఋణాలకు,సమన్వకర్తల నియామకానికి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు లేదా పార్టీ ఇన్‌చార్జీ లేఖలు తెమ్మని వాటిని కూడా ఖాతరు చేయకుండా తన మనుషులైతే చాలు ఏ పార్టీయైనా ఫర్వాలేదని భావించి నియమించుకున్న, ఋణాలు అందించిన మహనీయుడాయన. ఆంధ్రాప్రాంతీయులను హైదరాబాద్‌లో శిక్షణ పేరుతో కలరిచ్చారు. ఎంతమంది శిక్షణ తీసుకున్నారో,వారు ఆంధ్రావారి పేర్లేనా అసలు శిక్షణ జరగలేదని కొందరి ఆరోపణలు వినపడుతున్నాయి.

కార్పొరేషన్ పథకాల గురించి ఆయనకు అవగాహన లేదు. ఆయన ఎక్కడ మీటింగులలో ఈ పథకాల గురించి వివరణ లేదు. తెలుగుదేశంపార్టీని,చంద్రబాబుని పొగడడం చేయడమే ఆయనకు తెలిసింది. రమణదీక్షితులుపై నోరుపారేసుకుని ఒక సభలో ఆయనపై దాడి జరిగిన సంఘటనను ఎవరూ మర్చిపోలేరు. తాము వ్యవహరించే తీరులో నిజాయితీ ఉంటే ఏరికోరి ఆవ్యక్తిని, ఆపార్టీని లబ్ధిపొందినవారు పట్టం కడతారన్న కనీస పరిజ్ఞానం ఆయనకు లేకపోవడం శోచనీయం.


ప్రత్యర్థి సంఘ నాయకుడు ఒకరు ఆయను బాహాటంగా విమర్శిస్తారు. ఆయన ఆనందసూర్య కుమార్తె పెళ్లికి వెళ్తారు. ఆయనకు ఇటీవల ఒక కారు బహుమతిగా ఇచ్చారన్న విషయం గుసగుసలుగా వినపడుతున్నది.ముఖ్యమంత్రి ఆయన కుమార్తె వివాహానికి రాకపోతే ఆయన కార్యాలయానికి వెళ్ళి ఆయన కాళ్లపై తన కుమార్తెను,ఆయన అల్లుడ్ని పాదాక్రాంతుడ్ని చేయడమేకాక,ఆయన దంపతీసమేతంగా పాదనమస్కారం చేసి విస్తృత ప్రచారం చేసుకొని అభాసు పాలయ్యారు.

ఆనందసూర్య నేతృత్వంలో తెలుగుదేశంపార్టీకి మైలేజ్ ఏరేంజ్‌లో పెరిగిందో ఒక్కసారి చంద్రబాబుగారు ఇంటలిజెన్స్‌వారితో సర్వే జరుపుకోండి ఒక్క నిముషం ఆయన గుండెకొట్టుకోవడం ఆగిపోతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అంతటి మైలేజ్. ఐ.వై.ఆర్. ఉన్నా ఇంత డ్యామేజ్ ఉండదేమో మరి!!

**సాధనకు ఉపయోగించిన సమయం సఫలమవుతుంది.దానానికి వినియోగించిన ధనం సద్వినియోగం అవుతుంది.**



# ఈ నాలుగేళ్ళ కాలంలో అర్చకులను చంద్రబాబు కష్టపెట్టిందేగానీ ఆనందింపజేసింది ఏది?



**ఆ**ంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని దేవాయములలో పనిచేయు అర్చకుల యొక్క పని విధానము మరియు నిర్వర్తించవలసిన విధులయొక్క ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సర్వీసు నిబంధనలను ఏర్పాటు చేయగలమని ప్రభుత్వంవారు గతంలో సుప్రీంకోర్టువారికి తెలుపగా, సుప్రీంకోర్టువారు దానిని ఆమోదించి ఉన్నారు. 2007సం॥లో చట్ట సవరణ చేసి సెక్షన్ 34(3) నిబంధనను చేర్చినప్పటికిన గత ప్రభుత్వాలు సర్వీసు నిబంధనలను రూపొందించి ఉండలేదు. తమ ప్రభుత్వము వారు అర్చక వృత్తిని కాపాడాలనే ధ్యేయముతో వంశపారంపర్య అర్చకుల సర్వీసు నిబంధనల విషయమై జి.ఓ.యం. యస్.నెం.76 తేదీ16-02-2017న ప్రిలిమినరీ నోటిఫికేషను జారీ చేసి ఉన్నారు. ఇంతవరకు ఫైనల్ నోటీఫికేషను ఇచ్చి ఉండలేదు. త్వరలో పై విషయమై ఫైనల్ నోటీఫికేషను జారీ చేస్తామని ఇటీవల తమరు ప్రకటించి ఉన్నారు. ఫైనల్ నోటీఫికేషను జారీ కానందున అర్చకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

సెక్షన్34(3) ప్రకారం వంశపారంపర్యంగా పనిచేయుచున్న అర్చకులకు పదవి విరమణ లేదని, రాష్ట్రంలోని 11 ప్రధాన దేవాయములలో జి.ఓ.యం.యస్.నెం.888 ప్రకారం పనిచేయుచు, పెన్షన్ సౌకర్యము కలిగి ఉండి 2015 పి.ఆర్.సి అనుభవిస్తున్న అర్చకస్వాములకు మాత్రమే 65 సం॥లకు పదవీ విరమణ నిబంధన వర్తిస్తుందని ప్రకటించియున్నారు. అయినప్పటికిని అధికారులు రాష్ట్రంలోని అనేక దేవాయములలో పనిచేయు 65 సం॥లు నిండిన అర్చకస్వాములను బలవంతంగా రిటైర్మెంట్ చేయుచున్నారు. దీనివలన అర్చక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడింది. సర్వీసు నిబంధనలు లేని కారణంగా రాష్ట్రంలోని షుమారు 20వేల దేవాలయములలో పనిచేయు షుమారు 40 వేల అర్చక కుటుంబములు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. వాటిని తొలగించుటకు మీరు నిబద్ధతో సర్వీసు నిబంధనల విషయమై జి.ఓ.యం.యస్.నెం.76, తేది 16-06-2017న ప్రిలిమినరీ నోటీఫికేషను జారీ చేసినందున వారు ఎంతో సంతోషించి ఉన్నారు. ఫైనలు నోటీఫికేషను జారీ చేసిన యెడల పై నిబంధనలకు పరిపూర్ణత చేకూరి వాటి ఫలితములను వేల అర్చక కుటుంబములు అనుభవించగలరు. కొన్ని వేల అర్చక కుటుంబములు దీనికొరకు ఆతురతతో ఎదురు చూస్తున్నాయి. దేవదాయ ధర్మదాయ చట్టమును అనుసరించి **'ధార్మిక పరిషత్'**ను ఏర్పాటు చేయవలసి ఉన్నది. గతంలో ఏర్పాటు అయిన **'ధార్మిక పరిషత్'** కాల పరిమితి తీరిపోయి చాల కాలము అయినప్పటికిని తిరగి ఇంతవరకు ఏర్పాటు చేసి ఉండలేదు. వ్యవస్థాగతమైన అనేక నిర్ణయములు **'ధార్మిక పరిషత్'** ద్వారా తీసుకొనవలసి ఉన్నది. సుప్రీంకోర్టువారి మార్గ దర్శకముల ప్రకారము ఏర్పాటు చేయవలసి ఉన్న అర్చక మరియు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు' ఇంతవరకు ఏర్పాటుచేసి ఉండలేదు. గతంలో ట్రస్టు కాలపరిమితి తీరిపోయి చాలా కాలము అయిపోయినప్పటికిని ఇంతవరకు తిరిగి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేసి ఉండలేదు. విధాన నిర్ణయములను ట్రస్టువారు తీసుకొనవలసి ఉన్నప్పటికిని అనేక సంవత్సరముల నుండి బోర్డు ఏర్పాటు చేయకపోవుట చాలా బాధకరమైన విషయము. ట్రస్టు ఏర్పాటుకు ఫైలు ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నది. రూ.2 లక్షల లోపు వున్న దేవాలయాల అర్చకులు చాలాకాలముగా కోరుచున్నారు. ఈవిషయమై దేవాదాయ శాఖవారు ప్రభుత్వము వారికి నివేదిక కూడ పంపియున్నారు. పై విషయమై త్వరలో పరిశీలన జరిపి నిర్ణయం తీసుకుంటామని ఇటీ వల ప్రకటించియున్నారు. అయితే కార్యరూపం దాల్చలేదు. 2007 సం॥లో సెక్షన్ 144 చేసిన సవరణ ప్రకారం సంవత్సరమునకు రూ.5,లక్షలకు పైన ఆదాయము కలిగిన దేవాయములలో పనిచేయు అర్చకులకు స్కీము ఏర్పాటు చేసి దాని ప్రకారం వారికి వేతనములు పొందుటకు అవకాశం కలిపించవలసి ఉన్నది. కాని ఇప్పటివరకు రాష్ట్రంలోని ఏ దేవాలయములకు స్కీమును ఏర్పాటు చేసి ఉండలేదు.ఇదండి ఆంధ్రరాష్ట్ర అర్చకుల పరిస్థితి. కోర్టు తీర్పుకు అనుగుణంగా తమకు స్కేళ్ళు ఏర్పాటుచేయమని,వంశపారంపర్య అర్చకులకు రిటైర్మెంట్ లేకుండా ఉన్న జి.వోను అమలు పర్చాలని అర్చకులు కోరుకుంటున్నారు. ●

ఉపకారం పొందినవారు మరువకూడదు.ఉపకారం చేసినవారు గుర్తుంచుకోకూడదు.

# ఆలయ అర్చకునిపై ఛైర్మన్ దాడి





రాజంపేట టౌన్: రాజంపేట పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ ఆలయానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ ఆలయానికి పాలక మండలిని నియమించనంత వరకు ఎలాంటి సమస్యలు లేవు. అయితే గత కొన్ని నెలల క్రితం పాలక మండలి నియామకం చేపట్టి తెలుగుదేశం పార్టీకి చెందిన పబ్బిశెట్టి సుబ్రమణ్యంను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి ఛైర్మన్ ప్రభుత్వం తరపున అర్చకుడిగా ఉన్న వై.రవికుమార్ స్వామిని తొలగించి తనకు అనుకూలురైన పురోహితులను నియమించుకునేందుకు యత్నిస్తున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఓ పూజా కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో ఆ విషయం పత్రికల్లోను, టీవీ ఛానల్స్‌లోను వచ్చింది. దీంతో పబ్బిశెట్టి సుబ్రమణ్యం ఆ పురోహితులపై మరింత కక్షకట్టి తనకు అనుకూలమైన వారితో నిబంధనలకు విరుద్ధంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు చేయిస్తూ వస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం పబ్బిశెట్టి సుబ్రమణ్యం అనుచర వర్గ పురోహితులు రవికుమార్‌స్వామిపై, అతని కుటుంబ సభ్యులపై మూకుమ్మడిగా దాడి చేశారు. గర్భగుడిలోకి వెళ్లి దాక్కునేందుకు పరుగులు తీయగా వెంటాడి మరీ దాడి చేశారు. అదే సమయంలో పురోహితుని తల్లి నాగమణి, భార్య పావనిలు అక్కడికి రాగా కనీసం మహిళలని కూడా చూడకుండా వారిపై కూడా సుబ్రమణ్యం అనుచర వర్గం వద్దకు చేరుకున్నారు. దాడికి పాల్పడ్డ వారిపై రవికుమార్‌స్వామి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా అప్పటికే పబ్బిశెట్టి సుబ్రమణ్యం తన అధికారాన్ని ఉపయోగించు కేసు నమోదు చేయకుండా పోలీసులపై ఒత్తిడి చేయించాడు. దీంతో పోలీసులు కూడా కేసు నమోదు చేయలేదు. చేసేదేమి లేక రవికుమార్ స్వామితో పాటు అతని తల్లి, భార్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆంజనేయ స్వామి ఆలయం పురోహితులపై జరిగిన దాడి సంఘటన కొన్ని క్షణాల్లోనే పట్టణంలో దావానలంలా వ్యాపించింది. పబ్బిశెట్టి వ్యవహరించిన తీరుపై పట్టణంలో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఆగష్టు12వతేదీన శ్రీశైల కరివెన బ్రాహ్మణ సత్రంలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జులై 22వతేదీన గుంటూరు హొటల్ సంధూరిలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా నూతనపల్లి శ్రీకృష్ణప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 13జిల్లాలలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమైఖ్య అనుబంధ సంఘాలతో సమావేశమై రాష్ట్రంలో బ్రాహ్మణులకు జరుగుతున్న అన్యాయాలపై తగు చర్యలు తీసుకొనే విధంగా కార్యాచరణ చేపడతానని,ఇకమీదట బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్క బ్రాహ్మణ కుటుంబీకుడు పాల్గొనే విధంగా కృషి చేస్తానని, బ్రాహ్మణులంటే చులక భావం ఉన్న ప్రతి ఒక్కరికీ ఖబర్ధార్ ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడైనా బ్రాహ్మణులపై జరుగు దాడులు అసభ్యకరమైన వ్యాఖ్యలను ఎదుర్కోవడానికి ధీటుగా నిలుస్తానని రాష్ట్రంలో ఉన్నటువంటి బ్రాహ్మణ అనుబంధ సంఘాలు చేయు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని రాష్ట్ర కార్యవర్గంచేసే కార్యక్రమాలు అనుబంధ సంస్థల ద్వారా జిల్లా,నియోజకవర్గాల్లో జరిగే విధంగా కార్యాచరణ చేపడతానని రాబోయే రోజుల్లో రాష్ట్ర బ్రాహ్మణ సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా నెరవేరేవిధంగా కృషిచేస్తానని తదుపరి ఆగష్టు 12వతేదీన రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహొత్సవం శ్రీశైల పుణ్యక్షేత్రమునందు అఖిలభారతీయ బ్రాహ్మణ కరివెన నిత్య అన్నదాన సత్రం నందు జరుగునని తెలిపారు.

## శంకరనారాయణకు సి.నారే సాహితి పురస్కారం



పురస్కారం అందుకున్న శంకరనారాయణతో అతిథులు

హైదరాబాద్‌లో రసాంజలి సాంస్కృతిక సంస్థ త్యాగరాజ గాన సభల ఆధ్వర్యంలో జులై 30వతేదీన కళాదీక్షితులువేదికలో ప్రముణపాత్రికేయులు శ్రీ. శంకర నారాయణకు సినారే సాహితి పురస్కార ప్రదానం జరిగింది.



**ఆంధ్రప్రదేశ్ మీ జాగీరు కాదు!**
**ఆర్.బి.యస్.రాష్ట్ర ప్రధానకార్యదర్శి**
**సాయినాథ్‌శర్మ హెచ్చరిక!**

ఆంధ్రప్రదేశ్‌లోని 13జిల్లాలలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్యను తిరగనివ్వమని హెచ్చరికలు జారీచేసినా త్రిబుల్ యస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ జాగీరు ఆంధ్రప్రదేశ్ కాదని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయినాథ్‌శర్మ,రాష్ట్రనాయకులు జనార్ధన్,చెన్నూరు గిరిస్వామి, రఘునాథ్,సతీష్‌చంద్ర,విజయ్ తదితరులు పేర్కొన్నారు. కడపలో ఆర్.బి.యస్.కార్యాలయంలో 22వతేదీన వారు విలేకర్లతో మాట్లాడుతూ త్రిబుల్ యస్ అధ్యక్షులు శ్రీకాంత్‌కు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని 13జిల్లాలలో కార్పొరేషన్ ఛైర్మన్ ఆనంద సూర్యని తిరగనివ్వ మని హెచ్చరించడం హేయ్యమైనచర్య. ఆనంద సూర్యను అడ్డుకుంటే ఎంతటివారినైనా శంకరగిరి మాణ్యాలు పట్టిస్తామని హెచ్చరించారు.రాష్ట్రంలో కార్పొరేషన్ అభివృద్ధి కోసం పేద బ్రాహ్మణులకు సంక్షేమ పధకాలు వర్తింపచేయడాని కోసం ఆనంద సూర్య తీవ్ర కృషిచేస్తున్నారని అన్నారు. ఆనంద సూర్యను అడ్డుకోవడానికి ఆంధ్రప్రదేశ్ మీ జాగీరు కాదన్నారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ మీ సంస్థ కూలీలు కాదన్నారు. పేద బ్రాహ్మణులకు సంక్షేమం కోసం నిధుల మంజూరుకోసం ముఖ్యమంత్రి పాదాభివందనం చేసిన గొప్ప సంస్కారవంతుడు ఆనందసూర్య అని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆనంద సూర్యను అడ్డుకొనే శక్తి ఏ సంస్థకూ లేదని వారన్నారు. రాయల సీమ జిల్లాలలో ఆనందసూర్యను తిరగనివ్వబోమని ఆయనను అడ్డుకొనే శక్తి ఏ సంస్థకూ లేదనివారు సవాల్ విసిరారు. శ్రీకాంత్ నీచ రాజకీయాలు చేస్తూ వై.సి.పి.ముసుగులో తెలుగు దేశం పార్టీ మద్దతు దారుడని పేర్కొంటూ,సి.యం. కార్యాల యానికి వెళ్ళి పనులు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్న నీచ సంస్కృతి శ్రీకాంత్‌దని వారు దుయ్యబట్టారు.●

**బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌కు దమ్ము,ధైర్యం ఉంటే**
**అనంత యువసేన అడిగిన ప్రశ్నలకు సమాధానం**
**మీడియా ముందు చెప్పడానికి ఆనందసూర్య సిద్ధమా?**

**1.**ఆనందసూర్య రాష్ట్రంలో ఉండే బ్రాహ్మణ సంఘాలను, బ్రాహ్మణులను కలుపుకొని సమావేశం ఏర్పాటు చేయలేదు ఎందుకు? కేవలం ఆర్.బి.యస్. సభ్యులతోనే మీటింగ్ పెట్టడానికి కారణమేమిటి?రాష్ట్రంలోనే ఆర్.బి.యస్. సంఘం లో ఉండేవారే బ్రాహ్మణులా? మిగిలిన బ్రాహ్మణ సంఘా లలో ఉండేవారు బ్రాహ్మణులు కాదా?

**2.**2019లో వచ్చే ఎన్నికలకు సమయం తక్కువగా ఉంది. ఇలాంటి పరిస్థితులలో ఆనందసూర్య జిల్లా సంఘాలతో,రాష్ట్ర సంఘాలతో, రాష్ట్ర యువజన సంఘాలతో,జిల్లా యువజన సంఘాలతో ఇలానే ఛాలెంజ్ చేసుకుంటూ పోతే నష్టపోయేది ఆనందసూర్య మాత్రమే కాదు.రాష్ట్రవ్యాప్తంగా టి.డి.పి.పార్టీ నష్టపోతుంది కదా! ఇలా ఛాలెంజ్ చేయడంవల్ల ఆనందసూర్య టి.డి.పి.పార్టీకి బ్రాహ్మణుల ఓట్లు దూరం చేస్తున్నారా? లేదా?

**3.**కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్య పదవి చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో ఉండే బ్రాహ్మణ సంఘాల నాయకులకు సమావేశం ఏర్పాటు ఎందుకు చేయలేదు? ఏనాడైనా కార్పొరే షన్, క్రెడిట్ సొసైటీ బడ్జెట్‌కు సంబంధించిన విషయాలలో రాష్ట్రంలో ఉండే బ్రాహ్మణ సంఘ నాయకులతో ఆనందసూర్య చర్చించలేకపోయారు ఎందుకు?

**4.**ఆనందసూర్యకు రాష్ట్రంలో ఉండే బ్రాహ్మణ సంఘాలలో ఆర్.బి.యస్,ఏ.ఐ.బి.యఫ్.లు మాత్రమే బ్రాహ్మణ సంఘా లు? మిగిలిన సంఘాలు బ్రాహ్మణ సంఘాలు కాదా? రాష్ట్ర వ్యాప్తంగా ఆర్.బి.యస్.,ఏ.ఐ.బి.యఫ్ సంఘానికి మద్దతు ఇచ్చేవారు 50వేలమంది కూడా ఉండరు.

**5.**ఆనందసూర్యను ఆర్.బి.యఫ్.అధ్యక్ష పదవికి రాజీనామా చేయడానికి కారణం ఏమిటి?స్వతంత్రంగా ఆనందసూర్యనే ఆర్.బి.యస్‌కు రాజీనామా చేశాడా?ఛైర్మన్ పదవిని కాపాడుకో వడానికి ఆర్.బి.యస్.అధ్యక్ష పదవవికి రాజీనామా చేశాడా? పార్టీనే ఆర్.బి.యస్.పదవవికి రాజీనామా చేయించిందా?

**(ఇది శ్రీకాంత్‌వర్గం ఆనందసూర్యకు సంధించిన ప్రశ్నలు ఇవి వాట్సాప్‌లో బ్రాహ్మణ గ్రూపుల్లో వచ్చాయి)●**



వచ్చే సంచిక నుండి-

# ధర్మసందేహాలకు సమాధానాలు

**మీధర్మసందేహాలు మాకు కార్డుమీద గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి. బ్రహ్మశ్రీ శ్రీఅన్నదానం చిదంబరశాస్త్రిగారు సమాధానాలు ఇస్తారు.వచ్చే సంచిక నుండి రెగ్యులర్‌గా ప్రచురిస్తాం!**

## బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌ను వెంటనే మార్చండి

రాయదుర్గం: అర్చకులు, పురోహితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, బ్రాహ్మణ సంక్షేమానికి పాటుపడని బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌ను వెంటనే మార్పు చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం బ్రాహ్మణ సంఘం సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకోని కార్పొరేషన్ ఛైర్మన్ ఆనంద్ శర్మను వెంటనే మార్పు చేయాలని అందరం ఐక్యంగా పోరాడాలని తెలిపారు. రుణాలకు దరకాస్తు చేసుకోవడానికి కేవలం రెండు రోజులు గడువు ఇచ్చి ప్రత్యేక సంస్థలో నమోదు చేసుకున్న వారికే లబ్ధి చేకూరేలా విధానాలు తయారు చేశారని ఆరోపించారు. రెండు రోజుల గడువులో సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అర్చకులు, పురోహితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఛైర్మన్‌ను మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రశేఖర్ పథకం ద్వారా కొత్తగా వివాహం చేసుకున్న వారికి గతంలో రూ. లక్ష రూపాయలు ఇస్తుండగా దీన్ని పేరు మార్చి గురు రత్న పేరుతో రూ. 50వేలకు కుదించారని అన్నారు. విద్యాభారతి పథకం ద్వారా అర్హులకు అన్యాయం జరుగుతోందని, అందరం ఐక్యంగా పోరాడి మన హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణరావు, కార్యదర్శి రవీంద్రనాథ్ ,కోశాధికారి నాగభూషన్‌రావు, అర్చకుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక!

గుంటూరు ఈస్ట్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జులైలో గుంటూరు బ్రాడిపేటలోని సింధూరి హోటల్‌లో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమంలో 13 జిల్లాల నుంచి వచ్చిన సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా కొప్పరపు బలరామ కృష్ణమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడిగా ముత్తనపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, సిరిపురపు శ్రీధర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, ఎన్.వెంకటరామ రాజు, రాష్ట్ర ప్రచార కన్వీనర్‌గా పసుపుల మురళీకృష్ణ, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడుగా కొత్తపల్లి అజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, అధికార ప్రతినిధులు,కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా వాసుదేవ రావు వ్యవహరించారు.అనంతరం సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బలరామకృష్ణమూర్తి,అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ... బ్రాహ్మణుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న ఆనంద్‌సూర్య. పక్కన సత్యానందభారతీ స్వామి తదితరులు

# పంచాగాల్లో ఏకరూపత రావాలి

విజయవాడ : పంచాంగ రచనలో ఏకరూపత రావాలి. ప్రజలను అయోమయానికి గురి చేయకుండా, అందరికీ అమోదయోగ్యంగా ఉండేలా. ఒకేవిధమైన నిర్ణయాలను తమ పంచాంగాల్లో వెలువరించాలని భువనేశ్వరీ పీఠాధిపతి సత్యానందభారతీ స్వామి అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అధ్వర్యంలో జులైలో లబ్బీపేటలోని వేంకటేశ్వర ఆలయంలోని వేంకటేశ్వర వేద విజ్ఞాన మందిరంలో తెలుగు రాష్ట్రాల పంచాంగకర్తల ఆత్మీయ సదస్సు జరిగింది. కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన సత్యానందభారతీ స్వామి మాట్లాడుతూ రాబోయే వికారి నామ సంవత్సర పంచాంగ నిర్ణయంలో ఏకాభిప్రాయానికి వచ్చేలా పంచాంగ రచయితలకు పలు సూచనలు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఛైర్మన్ ఆనంద్‌సూర్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనలతో పంచాంగ సదస్సునిర్వహించిన్నట్లు చెప్పారు. దేవస్థానం ఛైర్మన్ మాగంటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జ్యోతిష్య విజ్ఞానాన్ని సామన్యుడికి చేరువ చేసేలా పంచాంగ రచయితలు కృషి చేయాలని, సందిగ్ధతకు తావులేకుండా గ్రహణాలు, పండుగలు, పుష్కరాల నిర్ణయాలు చేయాలన్నారు. జ్యోతిష పండితులు,పంచాంగ రచయితుల సి.వి.బి సుబ్రహ్మణ్యం, శంకరమంచి రామకృష్ణ, కప్పగంతు సుబ్బరామ సోమయాజి, బుట్టే వీర భద్ర దైవజ్ఞ మాట్లాడుతూ పంచాంగ రచనకు సంబంధించిన అంశాలను వివరించారు. చివరగా బ్రాహ్మణ సంక్షేమ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మొవ్వ, పద్మ పండితులను ఘనంగా సత్కరించారు.

# చైర్మన్‌ను తక్షణమే తొలగించాలి




**ఏపిబ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సముద్రాల**


కర్నూలు జూలై 12 ఏపి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య, ఆర్‌బిఎస్(రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘం) సంస్థను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని 13 జిల్లాల్లో విభేదాలు సృష్టించి బ్రాహ్మణులు, వితంతువులు, విద్యార్థులు, వృద్ధులు, నిరుద్యోగులకు పథకాల దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన వారికి ఈ సంస్థల్లో చేరితేనే తాను ఈ పథకాలు అమలు పరుస్తామని తెలపడం దారుణమని ఏపిబ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో- ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు ఆరోపించారు. జుల్లైలో ఆయన స్థానిక కార్పోరేషన్ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిలోని బ్రాహ్మణ సంఘాలన్ని ముక్తకంఠంతో ప్రశ్నిస్తే, తమ కార్పోరేషన్ కార్యాలయానికి వస్తే తన మీద భౌతిక దాడులు చేశారనీ, పోలీస్ స్టేషన్‌లో కేసులు పెడతామని భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తెదేపా ప్రభుత్వం బ్రాహ్మణులకు న్యాయం చేయాలని సిఎం చంద్రబాబు మంచి చేస్తుంటే చైర్మన్ పక్షపాత దోరణితో వ్యవహరిస్తే సిఎం, ప్రభుత్వానికి తప్పుడు సమాచారం చేరవేయడం జరుగుతుందన్నారు. ఇతర బ్రాహ్మణ నాయకులను విమర్శించే ముందు తాను ఆదర్శంగా ఉండి చేస్తే బాగుంటుందన్నారు. కార్పొరేషన్ పథకాలు ఇవ్వకుండా క్రెడిట్ సొసైటీకి వాడుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటి వరకు ఆర్‌బిఎస్ సభ్యులు ఎలాంటి వ్యాపారం చేయలేదని, వ్యాపారాలు చేయని వారిని ప్రశ్నించకుండా ఇది ఆనందసూర్య కానుకగా ఆర్‌బిఎస్‌లో చేరిన దానికి ఇచ్చిన బహుమతిని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వానికి బ్రాహ్మణులకు మధ్య ఉన్న చైర్మన్ న్యాయం జరగకుండగా ఆయన స్వప్రయోజనాల కోసం అన్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు.చైర్మన్‌ను తొలగించి అనుభవజ్ఞులైన వారిని చైర్మన్‌ను నియమించాలని కోరాడు. ఈసమావేశంలో కల్లె చంద్రశేఖర్, పరశురా పరివార్ అధ్యక్షులు ఆనందరావు. డా.రాంచంద్ర, చంద్రశేఖర్,సుబ్రమణ్య ప్రసాద్, సముద్రాల శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు రాధిక, పార్వతి, తదితరులు పాల్గొన్నారు. ●

# బలవంతంగా విరమణ అన్యాయం



గుంటూరు, జూలై 25 దేవాలయాల్లో పని చేస్తూ 65 ఏళ్లు నిండిన అర్చకులను దేవదాయశాఖ అధికారులు బలవంతంగా రిటైర్మెంట్ చేస్తున్నారని ఏపీ అర్చక సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం ఏపీ అర్చక సమాఖ్య, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సచివాలయంలో సీఎం చంద్ర బాబును కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఏపీ అర్చక సమాఖ్య అధ్యక్షుడు శ్రీకంఠం నందీశ్వర్, కార్యనిర్వాహక కార్యదర్శి కేవీఎస్ఆర్ఎన్ ఆచార్యులు, కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి, ఉపాధ్యక్షుడు కళ్ళేపల్లి పణికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఏ.శేషాచార్యులు, ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ప్రధాన కార్యదర్శి సిరిపురపు శ్రీధర్‌లు సీఎంను కలిసి రాష్ట్రంలో అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ,దర్మాదాయ పరిధిలో పని చేస్తున్న అర్చకుల పని విధానం, నిర్వర్తించాల్సిన విధుల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సర్వీసు నిబంధనలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసిందన్నారు. సుప్రీంకోర్టు దానిని ఆమోదించగా 2007లో చట్ట సవరణ చేసి సెక్షన్ 34(3) నిబంధనను చేర్చినప్పటికీ ఇంతవరకు గత ప్రభుత్వాలు రూపొందించలేదన్నారు. వంశపారంపర్య అర్చకుల సర్వీసు నిబంధన విషయమై జీవో 76ను గత ఏడాది ఫిబ్రవరి 16 న జారీ చేసిందన్నారు. ప్రిలిమిన రీ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఇంత వరకు ఫైనల్ నోటిఫికేషన్ విడుదల కాలేదన్నారు. ఫైనల్ నోటిఫికేషన్‌ను సాధ్యమైనంత త్వరగా జారీ చేయాలని వారు కోరారు. వంశపారంపర్యంగా పని చేస్తున్న అర్చకులకు పదవీ విరమణ లేదన్నారు. దేవాదాయ,ధర్మాదాయ చట్టం అనుసరించి ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ●

జీవన వికాసానికి కేంద్రబిందువు సత్యం.అందుకే అందరూ సత్యాన్నే మాట్లాడాలి.



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి సీతాపతిరావు,గుంటూరు

ఒకనాడు దుర్వాసుడు శ్రీకృష్ణుడు రుక్మిణి అంత:పురంలో ఉన్నప్పుడు అక్కడకు వచ్చాడు. అక్కడే ఉండి చిరునవ్వు నవ్వుతూ. విముఖుడవుతూ కోపపడుతూ అనేక విధాలుగా ప్రవర్తించేవాడు. ఇప్పుడు నేనేమీ తిననంటూనే చాల మందికోసం చేసిన కూడుకూర తానొక్కడే తినేవాడు. ఒక్కొక్కప్పుడు మంచం మీద నిద్రించేవాడు. ఒక్కొక్కప్పుడు నేల మీద పడుకొనేవాడు. ఒకప్పుడు చెప్పకుండా ఎటో పోయేవాడు. తిరిగివచ్చే వాడు. ఒకనాడు కృష్ణా నాకు పాయసం తినాలని ఉంది పెట్టించమన్నాడు. కృష్ణుడు పెద్దమొత్తంలో చేయించాడు. దుర్వాసుడు తిన్నంత తిని మిగిలింది తన వంటికి పూయమన్నాడు.కృష్ణుడు పూయటం మొదలుపెట్టాడు. ఇంతో దుర్వాసుడే ఆపాయసాన్ని రుక్మిణి ఒంటికి పూయటం ప్రారంభించాడు. కృష్ణుడు దుర్వాసుడికి పూస్తుంటే దుర్వాసుడి కాలి బొటనవ్రేలికి సరిపోలేదు. దానిలో కోపించన దుర్వాసుడు కృష్ణుని నీకు బ్రొటన వేలి కారణంగా మరణం కలుగుతుంని శపించాడు. రుక్మిణిని రథానికి గుర్రంలాగా లాగమని దుర్వాసుడు రథంలో కూర్చొని రుక్మిణిని ముల్లు కర్రతో పొడుస్తూ రథంలో ఊరేగేడు. కృష్ణుడు మిగిలిన యాదవులు రథం వెంబడి నడిచారు. రుక్మిణి రథంలాగ లేక క్రింద పడింది. దుర్వాసుడామె మీద ఇంత దుమ్ము చల్లి దక్షిణం దిక్కుగా వెళ్ళిపోయాడు. కృష్ణుడు కూడా ఆయన వెంబడే వెళ్లేడు. దుర్వాసుడు నిన్ను కష్టపెట్టేను. నువ్వు కోపం జయించావు కావలసినది కోరుకో ఇస్తానంటూ నీకు లోకం నమస్కరిస్తుంది లోకం వంద్యుడిగా ఉండమని వరం ఇచ్చాడు. నీ శాపం నిన్ను పరమపద ప్రాప్తికి చేరుస్తుంది గనుక అదినీ మంచికేనన్నాడు. రుక్మిణిని నీవు పదహారువేల మంది భార్యల్లో ప్రఖ్యాతవైనదానివైతావని దీవించాడు. అప్పుడు రుక్మిణి కృష్ణుల శోభిల్లింది.

దుర్యోధనుడు అవకాశమున్నప్పుడల్లా పాండవులకు పోని తలపెడుతూనే ఉంటాడు. ఒకనాడు దుర్వాసుడు దుర్యోధనుడి దగ్గరకు అతిథిగా వచ్చాడు. దుర్యోధనుడి సత్కారాలకు తృప్తి చెందిన దుర్వాసుడు ఏం కావాలో కోరుమన్నాడు. ఆ సమయంలో పాండవులు అరణ్యావాసం చేస్తున్నారు. వాళ్లకే తినటానికి లేదు. దుర్వాసుడి వెంట వేల మంది శిష్యులున్నారు. దుర్యోధనుడు వాళ్లందరిని తీసుకొని పాండవులకు అతిథిగా వెళ్లమన్నాడు. వాని ఉద్దేశ్యం పాండవులు దుర్వాసుడికి తగిన ఆతిథ్యం ఇవ్వలేదని దానితో ఆయన వాళ్లను శపిస్తాడని దుర్వాసుడు అట్లానే వెళ్లాడు. పాండవులను ఆతిథ్యమివ్వమన్నాడు. పాండవులు అరణ్యావాసానికి వెళ్లినప్పుడు సూర్యుడు ధర్మరాజు కొక అక్షయ పాత్ర నిచ్చి దీనిలో ఎంతమందికైనా ఆ తిధ్యమివ్వచ్చు. దుర్వాసుడు వచ్చే సమయానికి ద్రౌపది భోజనం ముగిసింది. తన వేలమంది శిష్యులతో అందరికి ఆతిధ్యమీయమన్నాడు. ఆమెకేమీ తోచక శ్రీకృష్ణుడిని తలచుకొన్నది. ఆయన వచ్చాడు. దుర్వాసుని స్నానానికి వెళ్లి రమ్మన్నాడు. ఇంతలో ద్రౌపదితో నాకు ఆకలిగా ఉన్నది, తినటానికి ఏమైనా పెట్టమన్నాడు. ద్రౌపది ఆపద నుండి గట్టెక్కాలని శ్రీకృష్ణుని రమ్మన్నదో ఆయన ఆ ఆపదను ఇంకా పెంచుతున్నాడనుకొని ద్రౌపది అవాక్కయ్యింది. శ్రీకృష్ణుడు అక్షయ పాత్రను తెమ్మన్నాడు. ఆమె తెచ్చింది శ్రీకృష్ణుడికిదాని అడుగున చిన్న ఆకు కనిపించింది.ఆయనలోక తృప్తికలగాలంటూ ఆ ఆకును నోట్లో వేసుకొన్నాడు. దుర్వాసునికి ఆయన శిష్యులకు భారీ భోజనం చేసినట్లు కడుపునిండి అటునుంచి అటే వెళ్లారు.

బ్రాహ్మణుడు ఎంత గొప్పవాడైనా ఎంత తపశ్శక్తి ఉన్నా నియమాలకు లోబడకపోతే బ్రాహ్మణుడికి కూడా శిక్ష తప్పదని ఆయనను ఆయన ఔన్నత్యం కాపాడదని పురాణాలు వివరిస్తున్నవి. శివాంశతో జన్మించినా గొప్ప తపశ్శక్తి సంపాదించినా ముక్కోపి అయిన దుర్వాసురినికి కూడా భంగపాటు అవమానం తప్పలేదని భాగవతం వివరిస్తున్నది.

మిగతా వచ్చే సంచికలో. ...

అన్యాయం చేసినవాడు ఎదుటివాడి కళ్ళల్లోకి సూటిగా చూడలేడు.

# మరో ఆరోపణలో ఆనందసూర్య

నిరుపేద యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో కొత్తగా అమలుచేస్తున్న కార్లు, ఈ ఆటోల పథకంపై ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ విమర్శలు ఎదుర్కొంటోంది. చాణక్య పథకం పరిధిలో ఈ ఏడాది హడావుడిగా 50 కార్లు, 50 ఈ-ఆటోలు ఇవ్వనుంది. నిరుద్యోగ బ్రాహ్మణ యువతకు రుణంపై కార్లు ఇస్తారు. స్విఫ్ట డిజైర్ కారు రూ. 8లక్షలు ఒక యూనిట్‌గా నిర్ధారించారు. ఏడాదికి రూ. లక్షకు మించని కుటుంబ ఆదాయం ఉన్నవారే ఈ పథకంలో లబ్ధికి అర్హులు. వారు వారు పొందాలంటే తమ వాటాగా రూ. 80 వేలు చెల్లించాలని నిబంధన పెట్టారు. ఆదాయమే రూ. లక్ష మించనివారు 80 వేలు ఎలా తేగలరన్న విమర్శలు రేగుతున్నాయి. రూ. లక్షన్నరతో సమకూర్చే ఈ-ఆటోకి సబ్సిడీ రూ. 75, వేలుగా, రుణం రూ. 60 వేలుగా, లబ్ధిదారుడి వాటా రూ. 15వేలుగా నిర్ణయించారు. కారు యూనిట్ ధర రూ. 8 లక్షలుగా, సబ్సిడీ రూ. 2లక్షలు, లబ్ధిదారుడి వాటా రూ. 80 వేలు....రుణం రూ. 5లక్షల20వేలుగా నిర్ణయించారు. దరఖాస్తు చేసుకోవడానికి 3 రోజులే గడువిచ్చారు.

**సహకారం పరపతి సభ్యులకే!:** ఇందులో మరో తిరకాసూ ఉంది. ఈ పథకం బ్రాహ్మణ సహకార పరపతి సంఘం సభ్యులకే వర్తిస్తుంది. కార్పొరేషన్ అసలీ పథకం నిబంధనలు అందరికీ వర్తించేలా రూపొందించకుండా కేవలం సంఘ సభ్యులకే ఎలా అందిస్తుంది? బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీయే ఈ పథకానికి రుణ సౌకర్యం కల్పిస్తోన్నందున. దీని నుంచి లబ్ధి పొందేవారు కచ్చితంగా సొసైటీ సభ్యులై ఉండాలి. ఈ పథకంలో సబ్సిడీ రుణమూ కార్పొరేషన్ అందిస్తున్నట్లు అవుతోందనే విమర్శ వస్తోంది. ఎందుకంటే బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీకి ఏకంగా రూ. 50కోట్ల మేర మూలధనం రుణమూ సమకూర్చింది కార్పొరేషనే. ఆ సొమ్ము నుంచే పథకానికి రుణాలు ఇప్పిస్తున్నారు. అంటే ప్రభుత్వ సొమ్మే ఒక చేత్తో సబ్సీడీగా, పరోఓంగా మరో చేత్తో రుణంగా అందించినట్లు అవుతుందనే విమర్శఉంది. మరో వైపు 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరాల్లో చాణక్య పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసినా ఇప్పటికీ ఎలాంటి సాయమూ అందించలేదు.

(ఈనాడు దినపత్రిక సౌజన్యంతో)

# దర్శనం శర్మను అభినందించిన తెలంగాణా ముఖ్యమంత్రి కె.సి.ఆర్.




తెలంగాణా విద్వత్‌సభ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఆగష్టు 13,14 తేదీలలో రాష్ట్ర జ్యోతిష్య మహాసభలు జరుగున్నాయి. ఈ సందర్భంగా విద్వత్‌సభకార్యదర్శి గౌరీభట్ల దివ్యజ్ఞాన సిద్ధాంతి, కోశాధికారి దర్శనం సంపాదకులు మరమాముల వెంకటరమణశర్మ, మాధవశర్మలు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావును ప్రగతిభవన్‌లో జులై 25వ తేదీన కలిశారు. ముఖ్యమంత్రి తన చేతుల మీదు గా జ్యోతిష్య మహాసభల కరపత్రమును ఆవిష్కరించారు. దర్శనం పత్రిక 14 ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా పత్రిక సంపాదకులు మరుమాముల వెంకటరమణశర్మను ముఖ్యమంత్రి కే.సి. ఆర్ దుశ్శాలువతో సత్కరించారు.

## ఇది వాట్సాప్‌లో హల్‌చెల్ చేస్తున్న అన్న క్యాంటిన్ బాగోతం










# సాష్టాంగ నమస్కారము

**సా**ష్టాంగ నమస్కారం పురుషులు మాత్రమే చెయ్యాలి. స్త్రీలకు నిషిద్ధం. సాష్టాంగ ప్రణామం పురుషులు చేయవచ్చు. తమ ఎనిమిది అంగాలనూ, అంటే తల,చెవులు, కళ్ళు,నోరు,తొడలు, వక్షస్థలం, చేతులు, కాళ్లు, భూమిపై ఆన్చి నమస్కరించవచ్చు. కానీ స్త్రీలు సాష్టాంగ నమస్కారం. చెయ్యాలనుకున్న పుడు ఉదరం నేలకు తగులుతుంది. ఆ స్థానంలో గర్భకోశం ఉంటుంది . ఇలా చెయ్యటం వల్ల గర్భకోశానికి ఏదైనా కీడు జరిగే అవకాశం ఉంది. అందుకే ఇతిహాసాల్లో, ధర్మ శాస్త్రాల్లో స్త్రీలను మోకాళ్లపై ఉండి నమస్కరించాలని చెప్పారు.



సాష్టాంగ నమస్కరము అంటే ఎనిమిది అంగాలతో చేయదగిన నమస్కారము అని పేరును బట్టి స్పష్టంగా అర్థం అవుతూనే ఉన్నది. అయితే ఏమిటి ఆ ఎనిమిది అంగాలు?

ఈ శ్లోకం హృదయస్థలం చేస్తే ఆ అంగాలన్నీ స్పష్టంగా గుర్తు ఉంటాయి.

***ఉరసా శిరసా దృష్ట్వా మనసా వచసా తథా***
***పద్భ్యాం కరాభ్యాం జానుభ్యాం ప్రణామో ష్టాంగ ఈరిత:***

"అష్టాంగాలు":- అంటే, "ఉరసా" అంటే తొడలు, "శిరసా" అంటే తల, "దృష్ట్వా", అనగా కళ్ళు, "మనసా"అనగా హృదయం, "వచసా" అనగా నోరు, "పదాభ్యాం" అనగా పాదములు, "కరాభ్యాం" అనగా చేతులు, "కర్నాభ్యాం" అంటే చెవులు, ఇలా"8 అంగములతో నమస్కారం" చేయాలి.

"మానవుడు" సహజంగా ఈ"8 అంగాలతో" తప్పులు చేస్తుంటారు. అందుకే "దేవాలయంలో"" బోర్లా పడుకుని పై శ్లోకం చదువుకుంటూ "దేవునికి" నమస్కరించి "ఆయా అంగములు" నేలకు తగిలించాలి.

ఇలా చేయడం వల్ల "మనం"చేసినటువంటి "పాపాలు" తొలగి "పుణ్యాం" లభిస్తుంది.

**1)ఉరస్సుతో నమస్కారం-అనగా నమస్కారము చేసేటపుడు ఛాతీ నేలకు తగలాలి.**

**2)శిరస్సుతో నమస్కారం - అనగా నమస్కారం చేసేటపుడు నుదురు నేలకు తాకాలి.**

**3)దృష్టితో నమస్కారం-అనగా నమస్కారం చేసేటపుడు కనులు రెండు మూసుకుని మనం ఏ మూర్తికి నమస్కారం చేస్తునామో ఆ మూర్తిని చూడగలగాలి.**

**4)మనస్సుతో నమస్కారం- అనగా ఏదో మొక్కుబడికి నమస్కారం చేయడం కాకుండా మనసా నమ్మి చేయాలి.**

**5)వచసా నమస్కారం అంటే వాక్కుతో నమస్కారం- నమస్కారం చేసేటపుడు ప్రణవ సహితంగా ఇష్టదైవాన్ని మాటతో స్మరించాలి.**

**అంటే-ఓం నమశ్శివాయ అనో లేక**
**ఓం నమో నారాయణాయ అనో**
**ఓం నమో మేరీతనయాయ అనో లేక**
**ఓం నమో మహమ్మదాయ అనో**
**మాట పలుకుతూ నమస్కరించాలి.**

**6)పాదాభ్యాం నమస్కారం-అంటే-నమస్కార ప్రక్రియలో రెండు పాదములు కూడా నేలకు తగులుతూ ఉండాలి.**

**7) కరాభ్యాం నమస్కారం అంటే- నమస్కారం చేసేటపుడు చేతులు కూడా నేలకు తగులుతూ ఉండాలి.**

**8) జానుభ్యాం నమస్కారం అంటే- నమస్కారం చేసేటపుడు రెండు మోకాళ్ళు కూడా నేలకు తగులుతూ ఉండాలి.** ●

# శ్రుతి స్మృతి పురాణ ఇతిహాసములు

(క్లుప్తంగా) – **కీ॥శే॥ కంఠంరాజు వెంకటేశ్వర్లు, నెల్లూరు.**

**1)శ్రుతులు:** అనగావేదములు. వేదం అనగా తెలియజేయునది. ఇవి ఎవరి చేతను రచింపబడినవి కావు. అపౌరుషేయములు. పరమాత్మ ద్వారా పలుకబడి చతుర్ముఖ బ్రహ్మ నుండి ఋషుల ద్వారా వ్యాప్తి జెందబడినవి. వేదములు నాలుగుగా విభజింపబడియున్నవి. తొలివేదం ఋగ్వేదం. భగవంతుని ప్రార్థించునది ఋక్కు అనబడినది. అట్టి ఋక్కులు గలది గాన ఇది ఋగ్వేదం అయింది. ఋక్కులు మంత్రపూర్వ కములు, ఋగ్వేదంలో 10,580 ఋక్కులు గలవు. 33 దేవతలు స్తుతింపబడ్డారు. యీ గుర్తుగానే మనము ముప్పది మూడు కోట్ల దేవతలనబడుట సంభవించినది. ప్రపంచములో యీ వేదం తొలి విజ్ఞాన గ్రంధము.

**2.యజుర్వేదం:** ఇది కృిష్ణ యజుర్వేదము, శుక్ల యజుర్వేదమని రెండు విభాగాలుగా వుంది. ఇదిగూడ మంత్ర పూర్వకము, వివిధ యజ్ఞములు చేయువిధానము, రాజసూయ, అశ్వమేధ వాజపేయ యాగాలు నిర్వర్తించు క్రమము యీ వేదంలో విపులంగా చెప్పబడియున్నది. చందోబద్ధమయిన మంత్రాలు, గద్యాలు కల్పసూత్రాలు గల వేదము.

**3.సామవేదం:–** ఇది సంగీత లక్షణమైన ఋక్కుల సముదాయము. సామగానం ద్వారా దేవతలు ఆహ్వానింపబడుతారు. ముఖ్యంగా సంగీతము, సాహిత్యము, నృత్యము, మొదలయిన కళల పరిజ్ఞానమును యీ వేదం తెలుపుతుంది.

**4.అదర్వణవేదం:–** సృష్టి కొరకు తపస్సు గావించిన బ్రహ్మదేవుని శరీరము నుంచి యీ వేదం ఉద్భవించినది. ఇందులో ఆధ్యాత్మిక, ఆది భౌతిక, ఆది దైవిక విషయములు తెలుపబడియున్నవి. రాజ శాసనాలు, యుద్ధాలు, శత్రువులను జయించు విధానము, వివిధదేవతా స్తుతులు, యజ్ఞయాగాది మరియు వైద్యశాస్త్రముల, సామాజిక జీవనం, మంత్ర తంత్రాలు. దేశరక్షణ, శాంతి, ఇంద్రజాలము, అస్త్రశాస్త్రాలు వాటి ప్రయోగములు, వుపసంహరణలు మున్నుగునవి వివరింపబడియున్నవి.

**స్మృతులు:–** ఇవి వేదములను స్మరించి వివరించి చెప్పేవి. వీటిని ధర్మశాస్త్రాలని గూడ అంటారు. వేదం తదుపరి ముఖ్య ప్రమాణములు. ఇవి వివిధ ఋషులచే చెప్పబడియున్నవి. ఉదా: మనుస్మృతి, పరాశరస్మృతి, గౌతమస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి, మొదలయినవి. ఇందులో వర్ణాశ్రమ ధర్మాలు, రాజ ధర్మాలు,ఆచారములు, దోషప్రాయశ్చిత్తాలు మొదలయిన విషయాలు వాటి విశిష్టత, దేశ కాలవివేచనతో చెప్పబడి యున్నవి.

**పురాణములు:** ఇవి వ్యాసునిచే రచియింపబడినవి. వీటిని అష్టాదశపురాణాలని అంటారు. 1)మత్స్య 2 మార్కండేయ3) భాగవత 4)భవిష్యత్తు 5) బ్రహ్మ 6)బ్రహ్మవైవర్త 7) బ్రహ్మాండ 8) విష్ణు 9)వరాహ 10) వామన 11) వాయు 12) అగ్ని 13)నారద 14) పద్మ 15) లింగ 16) గరుడ 17) కూర్మ 18) స్కాంధ పురాణాలు. వీటిలో ధర్మ జ్ఞానం ప్రభోదింపబడియున్నది. వీటి వేదం ప్రభువు లాశాసిస్తే పురాణాలు స్నేహితులలాగా కథా రూపంలో చెపుతాయి. ఇది గూడ వేదంలో సమానమే.

**ఇతిహాసము:** ఇది పూర్వం జరిగిన రాజులు యొక్క కథలు తెల్పేది. ధర్మార్ధ కామ మోక్షములు ఉపదేశించు కధల వృత్తాంతము. చంద్ర వంశపు రాజులు చరిత్ర మహా భారతము. దీనిని పంచమ వేదమని గూడ అందురు.వ్యాసుడు రచించిన మహా గ్రంధము. ఇందులో 18 పర్వాలు వున్నవి. భగవద్గీత దర్శనమిస్తుంది. తదుపరి రామాయణము. ఇది ఆదకావ్యము. మహర్షి వాల్మీకిచే , రచియింపబడినది. యేదు కాండలతో శ్రీరామ వైభవములు, హనుమంతుని సేవానిరతిని తెలుపు మహాగ్రంధములు. సూర్యవంశపు రాజుల చరిత్ర. ఇది త్రేతా యుగము నాటిది. మహా భారతము ద్వాపర యుగమునందలిది.

# కాకికి పిండం ఎందుకు పెడతారో తెలుసా?




**హిం**దూ సంప్రదాయం ప్రకారం ఎవరైనా చనిపోతే మూడవ రోజు నుండి పదో రోజు వరకు పక్షులకు(కాకులకు) పిండం(ఆహారం) పెట్టడం చూస్తుంటాం. మరణించినవారు కాకి రూపంలో కుటుంబ సభ్యులు పెట్టిన ఆహారాన్ని తినడానికి వస్తారు అనే నమ్మకం మన ముత్తాతల కాలం నాటి నుండే ఉంది. ఈ కారణంగానే ఎవరైనా పెద్దలు లేదా కుటుంబ సభ్యులు కాలం చేసినప్పుడు పిండం పెట్టం ఆచారం. కర్మ కాండలలో భాగంగా కాకులకు అన్నం పెడుతుంటారు. ఆ ఆహారాన్ని కాకి తింటే తమ పెద్దలు సంతృప్తి చెందారనీ, ఒక వేళ కాకి ముట్టనట్లైతే వారికి ఇష్టమైన కోరిక ఏదో తాము తీర్చనందువలన అసంతృప్తికి గురయ్యారని అనుకుంటూ వుంటారు. ఆ కోరిక ఏదో తెలుసుకుని దానిని తీర్చడానికి ప్రయత్నాలు చేస్తుంటారు. ఇక్కడ అసలు విషయమేమిటంటే.

హిందూ ధర్మం ప్రకారం అన్ని జీవరాశులకి మనుషులు ఏదో రకంగా సహాయం చెయ్యాలి, అందుకే హిందూ కుటుంబాలలో చనిపోయిన వారికి కర్మకాండలు జరుపుతారు. చనిపోయిన వ్యక్తి కుటుంబీకులు కర్మకాండలు జరిపించి పిండప్రదానం చేస్తారు. కర్మకాండలు చేసే సమయంలో బ్రాహ్మణులు **"ఇదం పిండం గృధ్రవాయస, జలచర ఉఖేన ప్రేత భుజ్యతాం"** అనే మంత్రాన్ని చదువుతారు. ఆ మంత్రానికి అర్థం **"గాలిలో విహరించే పక్షులు నీటిలో నివసించే జలచరాల రూపంలో ఉండే పితృదేవతలకి ఆహారం అందించాలి"** అని.....!

## వాయస పిండం/కాకికి పిండం:

పక్షిజాతికి భోజనం పెట్టడం అనేది అందులో పరమార్థం. పూర్వం మనుషులు నివసించే ప్రాంతాలలో కాకులే ఎక్కువగా జీవించేవి. అందుకే మన పూర్వీకులు పిండప్రదానం చేసిన తరువాత కాకులకి ఆహారాన్ని పెట్టేవారు అదే ఆనవాయితీగా కొనసాగుతూ వచ్చింది. చనిపోయిన వారి ఆత్మ పక్షిరూపంలో వచ్చి ఆహారాన్ని స్వీకరిస్తుంది అని కొన్ని శాస్త్రాలలో ఉంది. రామాయణం ప్రకారం రాముడు ఒక భక్తుడికి నీ పూర్వీకులు కాకి రూపంలో విహరిస్తుంటారు, కాకులకి ఆహారం పెడితే నీ పూర్వీకులకి చేరుతుందని ఒక వరం ఇస్తాడు, రాముడి వరం ప్రకారమే నేటికి కాకులకి ఆహారాన్ని పెడతారనే నానుడి కూడా ఉంది. **వికర పిండం/నీటిలో వదిలే పిండం:**

నీటిలో ఉండే జలచరాలకి ఆహారాన్ని పెట్టడం అనేది అందులో ఉన్న పరమార్థం, చాలామంది చనిపోయిన వారి అస్థికలని నది దగ్గరికి తీసుకెళ్లి పిండప్రదానం చేసి నదిలో వదిలేస్తారు, అస్థికలతోపాటు ఆహారాన్ని కూడా నదిలో వేస్తారు, ఇలా చేస్తే చనిపోయిన వారి ఆత్మకి శాంతి చేకూరుతుంది అని నమ్మకం.

## గోవుకు పెట్టే పిండం:

పిండాన్ని గోవులకి పెట్టనీయటం లేదనే విమర్శ కూడా ఉంది. అది చాలా తప్పు.....అపోహ కూడా..! ఆవుకి బలమైన ఆహారం అందించడమే పిండ ప్రదానంలోని గుణం. ఆవులకు పెట్టె పిండాలలో పాలు పాల పదార్థాలైనవి కలవవు.


జంతువంటే గోవు మాత్రమేనా?ఇంకేం లేవా? కుక్కకో పిల్లికో పెట్టొచ్చుకదా? అని మీకు సందేహం రావొచ్చు. వాటికి కూడా సమాధానం లేకపోలేదు.

ఆవు ఎన్నో ఔషధ గుణాలున్న మేలు జాతి పశువని గుర్తించారు మన పూర్వీకులు. అంతేకాదు, ఆ రోజుల్లో ప్రతి ఇంటిలో కుక్క ఉన్నా లేకున్నా ఆవు మాత్రం ఉండేది. అందుకే ఆ కాలం వారు సుభిక్షంగా ఉన్నారనడంలో సందేహం లేదు. అన్నీ ఇళ్ళల్లో ఆవులుంటాయి కాబట్టి,వాటికి కూడా భోజనం పెట్టడమే ముఖ్యోద్దేశ్యం. ఇంకా చనిపోయిన వారి పేరిట, వారి ఆత్మకి శాంతి చేకూరాలని బంధువులకు, ఊరి ప్రజలందరికి అన్నదానం చేస్తారు, మన హిందూ ధర్మంలో ఆచరించే ఉన్న ప్రతి ఆచారం వెనుక సైన్స్‌తో పాటు మనుషుల జీవనానికి ఉపయోగపడే ప్రయోజనాలు ఉన్నాయి అని అందరు తెలుసుకోవాలి.

**ఇతరులలో ఉన్న చెడును గుర్తించినంతగా మనలో చెడును గుర్తించలేము.**

# పెళ్లికూతురి మెడలో మంగళసూత్రం ఎందుకు కడతారో తెలుసా....?






**భా**ర్యాభర్తల అనుబంధానికి ప్రతీకగా మంగళసూత్రం. మంగళ అంటే శుభప్రదం. శోభాయమానం, సూత్రం అంటే తాడు, ఆధారమని అని అర్ధం. వివాహంలో భాగంగా వరుడు వధువు మెడలో మూడుముళ్ళను వేస్తాడు. భర్త ఆరోగ్యంగా ఉండాలని, తన సంసారం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో సాగాలని వధువు మెడలో మూడు ముళ్ళను వేయిస్తారు. వేదపండితులు. ఆ ముక్కోటి దేవతల సాక్షిగా ఈ పెళ్లి జరిగినట్లు, దేవదేవతలందరూ నూతన వధూవరులను దీవిస్తారని నమ్మకం. అయితే ప్రస్తుతం కొందరు మహిళలు మంగళసూత్రాలను పక్కనబెడుతున్నా, మంగళసూత్రం బదులుగా నల్లపూసల హారాన్ని, ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్‌కు తగ్గట్లుగా ఉన్న మంగళసూత్రాలను ఉపయోగిస్తున్నారు. దక్షిణాదిన మంగళసూత్రాన్ని తాళి గా పలుకుతున్నారు. నలుపు మరియు బంగారువర్ణంలో ఉండే మంగళసూత్రంలో ఆ పార్వతి పరమేశ్వరులు కొలువై ఉంటారట. నలుపు రంగు వర్ణంలో శివుడు, బంగారు వర్ణంలో పార్వతిదవి కొలువై ఉంటుంది. ఎటువంటి కీడు జరగకుండా వధువు సుమంగళిగా ఉండాని పార్వతిపరమేశ్వరులు స్త్రీ హృదయానికి అంటుకొనే ఉంటారు. అందుకే మంగళసూత్రాన్ని స్త్రీ హృదయం వరకు ఉండేలా చేస్తారు. హృదయస్థానానికి మంగళసూత్రం తాకుతూ ఉండటం వలన, ఆ స్త్రీ సుమంగళిగా ఉంటుంది. మంగళసూత్రం ధరించడం వలన స్త్రీకి ఎక్కడలేని శక్తి. ఎక్కడైనా పోరాడగలను, నెగ్గగలను అనే ధైర్యసాహసాలు కలుగుతాయట. మంగళసూత్రాలలో పసుపుతాడును వాడుతారు. వరుడు మూడు ముళ్ళు వేసిన తర్వాత ఒక్కో ముడికి కుంకుమను అద్దుతారు. మంగళసూత్రాలను బంగారువి చేయించుకున్నా, మధ్యలో తాడు మాత్రం పసుపుతాడునే వాడాలి. ఇతర ఏ లోహాలతో తయారు చేసినవి వాడకూడదు. పసుసు కుంకుమలలో సర్వమంగళాదేవి ఉంటుందట.

## వికాస మంత్రాలు





వందలకొద్దీ సామాన్యులు చేసే పనిని, ఒక్క మర మనిషి చేసి పారేయగలదు. కానీ ఓ మహాత్ముడు చేసే పనిని ఎన్ని వేల మర మనుషులు కలిసైనా చేయగలవా?

## ఔన్నత్య రహస్యం

గొప్పతనాన్ని చూసి భయపడకండి. కొంత మంది పుట్టుకతోనే గొప్పవారు, ఇంకొంత మంది గొప్పతనాన్ని స్వయంకృషితో సాధిఇస్తారు. మరికొందత మంది మీద గొప్పతనం రుద్దబడుతుంది! అని షేక్స్‌పియర్ చమత్కరిస్తారు.

. అరటి పండ్ల గెల లాగే గొప్పది ఏదీ హఠాత్తుగా సృష్టించబడలేదు. ఎవరికైనా అరటి పండు కావాలంటే, అది పువ్వు పూచే దాకా వేచి ఉండాలి. తరువాత కాయలు కాయాలి. అవి పండాలి. అందుకే గొప్ప కార్యాలను మనం శక్తితో సాధించగలం.

.ఆధ్యాత్మిక శక్తి,భౌతిక శక్తి కన్నా బలమైందనీ,ఈ లోకాన్ని ఏలేవి ఆలోచనలే అని అనుభూతి పొంది,తమ ఆలోచనల్ని ఉన్నత దిశగా మళ్ళించిన వారే గొప్పతనాన్ని సాధిస్తారు.ఏమంటారు?

# ఉపనిషత్కథలు: అశ్వపతి -వైశ్వానరోపాసన (పంచాగ్ని విద్య)



**ఉ**పమన్యుడి కొడుకు ప్రాచీన శీలుడు, పులుషుడి కొడుకు సత్యయజ్ఞుడు, భల్లవి మనుముదు ఇంద్రద్యుమ్నుడు, శార్కరాక్షుని కొడుకు జనుడు, అశ్వతరాశ్యుడి కొడుకు బుడిలుడు. ఈ అయిదు గురు కూడా పెద్ద కుటుంబం గల గృహస్థులు.

ఒకరోజు వీళ్ళు అయిదుగురూ ఒక చోట కూర్చుని **“ ఆత్మ అంటే ఏమిటి? బ్రహ్మం అంటే ఏమిటి?”** అని చర్చించుకున్నారు. కాని, ఆత్మతత్త్వాన్ని గురించి తెలుసుకోవడం అంత తేలిక కాదు. అరుణుడి కుమారుడు ఉద్దాలకుడు వైశ్వానరాత్మని గురించి తెలిసినవాడు కనుక ఆయన్ను అడుగుదాం అనుకుని అయిదుగురూ కలిసి బయల్దేరారు. ఒక మంచి సమయం చూసుకుని పళ్ళు, పువ్వులు, దర్భలు చేత్తో పట్టుకుని ఉద్దాలకుడి దగ్గరికి వెళ్ళి సాష్టాంగ నమస్కారం చేసి నిలబడ్డారు.

శ్రోత్రియులు, మహాగృహస్థులు అయిన ఆ అయిదుగుర్ని చూడగానే ఉద్దాలకుడు **“ వీళ్ళు నన్ను వైశ్వానరుణ్ణి గురించి అడుగుతారు. దాన్ని గురించి నాక్కూడా పూర్తిగా తెలియదు. వీళ్ళకి అవసరమైన విషయం బోధించగలిగిన ఆచార్యుణ్ణి వెతికి అతడి దగ్గరికి పంపించాలి” అనుకున్నాడు. వచ్చిన ఋషులని ఆదరించి కూర్చోబెట్టి విషయం తెలుసుకున్నాడు. ఇప్పుడు ఉన్న వాళ్ళల్లో వైశ్వానరాత్మను గురించి చెప్ప గలిగినవాడు కేకయుడి కొడుకు, అశ్వపతి ఒక్కడే. నాకంటే అతడికే బాగా తెలుసు. అందరం కలిసి అశ్వపతిని కలిసి అడుగు దాం రండి”** అన్నాడు.

ప్రాచీనశీలుడుతో కలిసి అయిదుగురు, ఉద్దాలకుడు కలిసి కేకయ దేశం వెళ్ళారు. అశ్వపతి తన దగ్గరకు వచ్చిన ఆరుగురికీ ఎదురెళ్ళి లోపలికి ఆహ్వానించి అర్ఘ్యపాద్యాలిచ్చి ఉచితాసనముల మీద కూర్చోబెట్టి అతిథి మర్యాదలు చేశాడు. ఆ రాత్రి వాళ్ళని విశ్రాంతి తీసుకోమని చెప్పాడు. మర్నాడు ఉదయం వెళ్ళి వాళ్ళని కలిశాడు.

ఋషులారా! నేను పరిపాలిసున్న ఈ దేశంలో ఇతరుల ధనాన్ని ఆశించేవాడు గాని, దొంగిలించేవాడుగాని లేదు. ఉన్నదాంట్లో ఎంతో కొంత ప్రతివాడూ దానం చేస్తాడు. మద్యసానం చేసే అలవాటు ఎవరికీ లేదు. యోగ్యత కలిగి ఉన్నవారు యజ్ఞకార్యం చెయ్యకుండాను, శాస్త్రాధ్యయనం లేకుండాను ఎవరూ ఉండరు. ఇతరుల భార్యల్ని ఆశించడం నా రాజ్యంలో ఎవరికీ లేదు. అలాగే తిరుగుబోతులుగా పేరు తెచ్చుకున్న స్త్రీలు కూడా లేరు. పూజ్యులారా! నేను యాగం చెయ్యాలని అనుకుంటున్నాను. అందుకు ఋత్విక్కులకి ఒక్కొక్కళ్ళకి ఎంత దక్షిణ ఇవ్వాలని అనుకుంటున్నానో అంతే దక్షిణ మీకు కూడా ఇస్తాను.జ్ఞానవంతులైన మీరు కూడా నేను చేయ బోయే యజ్ఞానికి ఉపద్రష్టలుగా ఉండండి అన్నాడు.

అది విని ఋషులు రాజా! ఎవరి దగ్గరకైనా ఒక పనిమీద వెళ్ళినప్పుడు తాము వచ్చిన పని ఏమిటో చెప్పడం ధర్మం. ఇప్పుడున్న వాళ్ళల్లో వైశ్వానరాత్మను గురించి తెలుసుకున్నవాళ్ళు మీరు తప్ప మరెవరూ లేరు. దాన్ని గురించి మాకు చక్కగా వివరించండి. అని అడిగారు. అశ్వపతి రేపు ఉదయం మీకు సమాధానం చెప్తాను అన్నాడు.

ఋషులు రాజు అభిప్రాయం తెలుసుకుని మర్నాడు ఉదయం అతడి దగ్గరకు వెళ్ళారు. జ్ఞానార్జన కోసం గురువు దగ్గరకు వెళ్ళినప్పుడు సమిధలు చేత్తో పట్టుకుని వెళ్ళాలి అన్నది ఆనాటి సంప్రదాయం. ఋషులు తాము శ్రోత్రియులైనా మహా గృహస్థులైనా అందరూ సమిధలు పట్టుకుని గురుభావంతో అశ్వపతి దగ్గరకు వెళ్ళారు. తన దగ్గరకు వచ్చినవాళ్ళు విద్య నేర్చుకోవడానికి అర్హులే అని గ్రహించిన అశ్వపతి రాజు వాళ్ళకి వైశ్వాసర విద్యని ఉపదేశించడం ప్రారంభించాడు.

ఉపమన్యుడి కుమారుడు ప్రాచీనశీలుణ్ణి రాజు అడిగాడు **“ నువ్వు ఏ ఆత్మను వైశ్వానరాత్మగా ఉపాసిస్తున్నావు”**? అని. ఉపమన్యుడు “రాజా! నేను ద్యులోకాన్నే వైశ్వానరాత్మగా భావించి ఉపాసిస్తున్నాను” అన్నాడు.

అశ్వపతి రాజు ఇలా చెప్పాడు. **“ ప్రాచీనశీలుడా! నువ్వు ఉపాసిస్తున్న వైశ్వానరాత్మ ‘సుతేజ’ అనే పేరుతో ప్రసిద్ధికెక్కింది. ఇది ఆత్మకు ఒక భాగం లేదా ఒక అవయవం. అందువల్లే నీ కులంలో సుతం,ప్రసుతం, అసుతం అనే కర్మలు చేస్తున్న వాళ్ళు కనిపిస్తున్నారు.**

ఒక రోజు యాగం యొక్క అనుష్టానం, రెండు రాత్రుళు మొదలు పన్నెండు రాత్రుళ్ళు జరిగే ప్రసిద్ధ కవుల అనుష్ఠానం, పన్నెండు రాత్రుళ్ళనుంచి దీర్ఘకాలం జరిగే సత్రయాగాల అనుష్ఠానం ఆగకుండా జరుగుతూనే ఉన్నాయి.

**మిగతా ప్రక్కపేజీలో . . .**

## 22వ పేజీ తరువాయి...



నువ్వు ఆ విధంగా ఉపాసన చేస్తున్నావు కనుకనే మంచి జఠరాగ్ని కలవాడవై అన్నం తింటున్నావు. పిల్లలు, మనుమలతో ప్రేమ కలిగిన వాళ్ళ మధ్య ఎక్కువకాలం జీవిస్తున్నావు. ఈ విధంగా నీలాగే ఉపాసించే వాళ్ళు ఎవరైనా సరే ఇలాగే అన్నం తింటూ, ప్రియమైన వాళ్ళతో గడుపుతూ ఉంటారు. అతడి కులం సుత, ప్రసుత, అసుత మొదలైన కర్మలరూపమైన బ్రహ్మతేజస్సు కలవాళ్ళతో నిండి ఉంటుంది.

'సుతేజ' వైశ్వానరాత్మకు శిరస్సు మాత్రమే. పూర్తి వైశ్వానరుడు కాదు. ఈ సుతేజాన్నే పూర్తి వైశ్వానరాత్మ అనుకుని ఉపాసిస్తున్న నువ్వు నా దగ్గరకు రాకపోతే నీ తల తెగి పడిపోయి ఉండేది. ఇక్కడికి రావడం మంచిదయింది. ఇప్పుడు నీకు ఆ దోషం తప్పిపోయింది.

అశ్వపతి రాజు వాళ్ళకి ఈ విద్య గురించి ఎంత వరకు తెలుసునో అడిగి, తరువాత విషయం బోధించాలని అనుకుని అందర్నీ ఈ విధంగా ప్రశ్నించి తెలుసుకుంటున్నాడు. ఇదే సరైన పద్ధతి కూడా.

తరువాత సత్యయజ్ఞుణ్ణి " **ఋషీ! నువ్వు ఏ ఆత్మని ఉపాసిస్తున్నావు?"** అని అడిగాడు రాజు.

సత్యయజ్ఞుడు: " **పూజనీయుడైన రాజా! నేను ఆదిత్యుడినే వైశ్వానర ఆత్మగా అనుకుని ఉపాసిస్తున్నాను"** అని చెప్పాడు.

అశ్వపతి రాజు సత్యయజ్ఞుడితో " **ఆదిత్యుడు విశ్వరూపమనే పేరుగల వైశ్వానరాత్మ అన్నది నిజం. ఆదిత్యుడు వైశ్వానరుడికి అవయమవే గాని పూర్తి వైశ్వానరాత్మ మాత్రం కాదు. నువ్వు విశ్వరూపం అనే పేరుతో పిలువబడుతున్న ఆదిత్యుణ్ణి ఉపాసిస్తున్నావు కనుక. నీ ఇంట్లో ఈ లోకానికి, పరలోకానికి సంబంధించిన సాధనాలు, అనేక రంగులు కలిగిన భోగవస్తువులు కూడా ఉంటున్నాయి.**

**విశ్వరూపుణ్ణి ఉపాసించడం వల్ల నువ్వు రెండు ఆడ గుర్రాల్ని పూన్చిన రథాన్ని , దాసీజనాన్ని, కంఠహారాన్ని పొంద గలిగావు. నువ్వు అన్నం తింటూ ఇష్టమైన వాళ్ళతో నీకు ఇష్టమైనట్టుగా జీవితాన్ని గడుపుతున్నావు. ఆదిత్యుణ్ణి వైశ్వానరాత్మగా ఉపాసించిన వాడు మంచి భోక్తగా, ప్రియమైన వస్తువుల్ని అనుభవిస్తాడు. అతడి వంశంలో బ్రహ్మ తేజస్సు ఉంటుంది. వైశ్వానరాత్మకు ఆదిత్యుడు కన్ను, నువ్వు ఆదిత్యుణ్ణి సంపూర్ణమైన వైశ్వానరాత్మగా ఉపాసించడం వల్ల గ్రుడ్డివాడివై ఉండేవాడివి. ఇక్కడకు రావడం వల్ల రక్షించబడ్డావు. "** అన్నాడు.

సత్యయజ్ఞుడికి బోధించిన తరువాత అశ్వపతి రాజు ఇంద్రుద్యుమ్నుడితో " భల్లవేయుడా! నువ్వు వైశ్వానరాత్మని ఏ రూపంతో ఉపాసిస్తున్నావు? అని అడిగాడు.

**ఇంద్రుద్యుమ్నుడు: " రాజా ! నేను వాయువుని వైశ్వానరుడి ఆత్మగా భావించి ఉపాసిస్తున్నాను"** అన్నాడు

**అశ్వపతిరాజు: " నువ్వు ఆత్మస్వరూపంగా ఉపాసిస్తున్న వాయువు పృథగ్వర్త్మ అనే పేరుగల వైశ్వానరాత్మ యొక్క స్వరూపం. దాన్ని ఉపాసించడం వల్లనీకు సమృద్ధిగా అన్నం, వస్త్రాలు, ఆభరణాలు దొరుకుతున్నాయి. అన్ని దేశాల రాజులు రథసమూహాలతో నిన్ను అనుసరిస్తున్నారు.**

వాయువుని వైశ్వానరాత్మగా ఉపాసించేవాడు మంచి భోక్తగా తనకు ఇష్టమైన వస్తువుల్ని పొందుతాడు. అతడి వంశంలో బ్రహ్మతేజస్సు ఉంటుంది. వాయువు వైశ్వానరాత్మకు ప్రాణం. నువ్వు నా దగ్గరికి రావడం మంచిదైంది, వాయువే పూర్తి వైశ్వానరాత్మగా ఉపాసించినందువల్ల నీ ప్రాణాలు పోయి ఉండేవి అని బోధించాడు.

తరువాత అశ్వపతిరాజు శార్కరాక్ష్యుడి కుమారుడు జనుడితో **"ఋషీ! నువ్వు ఏ ఆత్మని ఉపాసిస్తున్నావు?"** అని అడిగాడు. జనుడు అశ్వపతి రాజుతో**" పూజ్యుడా! నేను ఆకాశాన్ని ఆత్మ స్వరూపంగా ఉపాసిస్తున్నాను"** అన్నాడు.

అశ్వపతి రాజు: " **నువ్వు ఉపాసిస్తున్న ఆకాశం 'బహుళం' అనే వైశ్వానరాత్మకి అవయవం. ఇది పూర్తి వైశ్వానరాత్మ మాత్రం కాదు. దీన్ని ఉపాసించడం వల్ల ధనం, సంతానం, బంగారం పొంది సుఖంగా ఉంటున్నావు. అన్నం తింటూ నీకు ఇష్టమైన వస్వువుల్ని పొందుతున్నావు.** ●

**మిగతా వచ్చే మాసంలో ...**

సూర్యుని ప్రకాశం ప్రపంచానికి వెలుగునిస్తుంది. మహాత్ముల ప్రకాశం జాతికి మార్గదర్శనం చూపుతుంది.

# వ్యక్తిత్వ వికాసం : చోరుడు కానివాడెవడు?

అంత:పుర కావలి రక్షకులు రాజు సమక్షంలో ఒక చోరుణ్ణి తెచ్చి నిలబెట్టారు. ఆ దొంగ చేసిన దొంగతనం నేరాన్ని విచారించిన రాజు, **"వీణ్ణి లాక్కెళ్ళి వెంటనే ఉరి తీయండి"** అనిభటులను ఆజ్ఞాపించాడు.

ఆ కఠోర తీర్పు విని దొంగ నిర్ఘాంతపోయాడు. కాస్త తేరుకున్న తరువాత రాజుతో ఇలా విన్నవించుకున్నాడు:**"మామూలు దొంగతనం నేరానికి ఉరిశిక్ష విధించడం న్యాయంగా లేదు రాజా! అయినా నన్ను ఉరి తీసే ముందు మీకు ఒక మాట చెప్పాలి. నా తండ్రి నాకు ఒక రహస్య మంత్రం నేర్పాడు. ఆ మంత్ర ప్రభావంతో ఒక మామిడి టెంకను నేలలో పాతి, ఒకే రాత్రి అది చెట్టు అయి పండ్లు కాయడం మీకు చూపాలని ఉవ్విళ్ళూరుతున్నాను. తరువాత నన్ను ఉరితీసినా ఫర్వాలేదు."**

**'ఇదేదో విచిత్రంగా ఉందే! ఒకే రాత్రి టెంక నుండి చెట్టు అయి, పండ్లు కాయడం చూడవలసిందే'** అనే ఆసక్తి రాజుకు కలిగింది. వెంటనే దొంగ విన్నపాన్ని ఆమోదించాడు. మామిడి టెంకను పాతడానికి దొంగ నేల మీద ఒక గుంట తవ్వాడు.


తరువాత అతడు మామిడి టెంకను చేతిలో తీసుకుని, **" రాజా! జీవితంలో ఒక్కసారి కూడా దొంగతనానికి పాల్పడని వ్యక్తి ఈ మామిడి టెంకను నేలలో నాటాలి. అప్పుడే నేను పఠించే మంత్రం ఫలించి, మామిడి టెంక ఒకే రాత్రిలో చెట్టై, పండ్లు కాస్తుంది. నేను దొంగతనం చేశాను కనుక నేను నాటితే ఫలించదు"** అని చెప్పాడు.

ఇలా చెబుతూ ఆ దొంగ పక్కనే ఉన&క్కన ఒక ఉన్నత రాజోద్యోగితో, **" మీరు ఈ మామిడి టెంకను నేలలో నాటగలరా?"** అని వినయంగా అడిగాడు. దొంగ ఇలా తనను అడుగుతాడని ఊహించని ఆ రాజోద్యోగి గతుక్కుమన్నాడు.

తన కంగారును కప్పిపుచ్చుకొంటూ ఆ రాజోద్యోగి, **" నేను చిన్నప్పుడు ఒకసారి మా తమ్ముడి పలకను దొంగతనం చేశాను. కనుక నేను ఈ మామిడి టెంకను నాటితే ఫలితం ఉండదు"** అన్నాడు నీళ్ళునములుతూ.

అప్పుడు ఆ దొంగ రాజు పక్కనే ఆసీనుడై ఉన్న మంత్రితో, **" దయచేసి మీరు ఈ మామిడి టెంకను నాటండి మంత్రివర్యా!"** అని అర్థించాడు.

అందుకు మంత్రి, **"చెప్పడానికే సిగ్గుపడుతున్నాను. నేను యువకుడుగా ఉన్నప్పుడు, మా ఊరికి వెలుపల ఉన్న ఒక తోటలో మామిడిపళ్ళు దొంగతనం చేశాను. కాబట్టి నేను ఈ మామిడి టెంకను నాటడానికి అర్హుడను కాను"** అన్నాడు తల వంచుకొని.



దొంగ ఇలా సభలోని కొందరు ప్రముఖులను టెంకను నాటమని అడిగాడు. కాని ప్రతి ఒక్కరూ ఎప్పుడో ఒకప్పుడు ఏదో చిన్న చితక దొంగతనం చేసినట్లు బాహటంగా ఒప్పుకున్నారు.చివరికి ఆ దొంగ, రాజు వైపు తిరిగి, **" రాజా! మీరు సజ్జనులు. కనీసం మీరైనా టెంకను నాటితే బాగుంటుంది"** అన్నాడు ఉట్టిపడే వినయంతో.

అప్పుడు రాజు, ఇక తప్పదు అన్న ధోరణిలో ఇలా చెప్పాడు:**"ఏం చెప్పమంటావు? నా చిన్నతనంలో మేనమామ గారి ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ తగిలించి ఉన్న అందమైన ముత్యాలహారాన్ని,ఎవరికీ చెప్పాపెట్టకుంగా తీసుకుని వచ్చే శాను. అది కూడా దొంగతనమే కదా! కాబట్టి మామిడి టెంకను నేనూ నాటలేను."**

అప్పుడు ఆ దొంగ సభను ఉద్దేశించి ఇలా ఉద్వేగంతో అన్నాడు: **"మీరందరూ పెద్దమనుషులు, గౌరవనీయులు. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఏదో దొంగతనం చేశామని స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. నేను పొట్టకూటి కోసం దొంగతనం చేశాను.అందుకు నాకు ఉరిశిక్ష వేశారు. ఇంతకు క్రితం మీరు చెప్పిన మాటలను బట్టి చూస్తే, ఓ రాజా! చోరుడు కానివాడెవడు?నేను ఒక్కటే విన్నవించుకొంటున్నాను. నా శిక్షను రద్దుపరచమని మిమ్మల్ని కోరడం లేదు. శిక్షను తగ్గించమని వేడుకొంటున్నాను."** ఇలా చెబుతున్నప్పుడు దొంగకు కళ్ళనీళ్ళ పర్యంతమైంది. అది రాజు గమనించకపోలేదు. దొంగలో పశ్చాత్తాపం కలిగిందని రాజు గ్రహించాడు. పశ్చాత్తాపానికి మించిన శిక్ష మరొకటి లేదని రాజుకు తెలుసు.

రాజు దొంగకు తను విధించిన ఉరిశిక్షను రద్దుపరచి, అతణ్ణి విడుదల చేశాడు. అంతేగాక గౌరవప్రదంగా బ్రతకడానికి తన కొలువులో ఒక చిన్న ఉద్యోగం కూడా ఏర్పాటు చేశాడు. తప్పు చేయడం మానవ స్వభావం కాని చేసిన తప్పుకు హృదయపూర్వకంగా పశ్చాత్తాపం చెందడం గొప్ప విషయం.

పై కథలో తొందరపాటుతనంతో రాజు, దొంగకు ఏకంగా ఉరిశిక్ష విధించాడు. పశ్చాత్తప్తుడైన దొంగను చూసి, తమందరి మనస్సులు కించిత్తుకూడా నొప్పించక బైట పెట్టించగల అతడి ప్రతిభను ఒక వంక శ్లాఘిస్తూ అతణ్ణి విడుదల చేయడం రాజు ఔదార్యానికి నిలువెత్తు నిదర్శనం!

ఆయుధాల కంటే స్వార్థం,కపటం,కల్మషం,అసూయ,ద్వేషం,అహంకారం వంటివి మరింత ప్రమాదకరమైనవి.

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి

-శ్రీయం.పి.సాయినాథ్



*గత సంచిక తరువాయి. ..*

**కు**లదానందుడు ఒకరాత్రి ఆశ్రమం బైటికి (అవతలకు) పోవటానికి తయారయ్యాడు.**"పోవద్దు.ఇప్పుడు ఒక ఫకీరు పులిపై సవారీ చేసుకుంటు వస్తాడు.అది నిన్ను చూచిందంటే హానిచేయవచ్చును"** అన్నారు సద్గురువు విజయకృష్ణగోస్వామి తలుపుసందులోంచి ఫకీరును గమనించాడు శిష్యుడు. విజయకృష్ణగోస్వామి తలుపు తెరచి, బయటకు పోయాడు.



కొద్దిసేపయిన తర్వాత మరలలోనికి వచ్చాడు. గోస్వామి ఇక అందరూ నిద్రించారు. కులదానందుడు తొందరగా లేచాడు. ప్రాంగణాన్ని చూచాడు. అక్కడ పులికాలిగుర్తులు ఉన్నాయి. పులి రావటం నిజమే. అప్పుడే శిష్యునిలో అంతర్మధనం మొదలైనది.

గురువుగారు నిన్ను చూచిందంటే హాని చేయవచ్చును అన్నారు. అది తప్పక చూస్తుంది. అయినా సద్గురువు తన చెంతనుండగా, క్రూర మృగమయినా సరే తనకు హానిచేయగలదా? అనే ఆలోచన రాత్రిరానందులకు చింతించాడు శిష్యుడు. గురువు సన్నిదిలో ఉంటే కవచాన్ని ధరించినట్లే అనే ఆలోచన తనకు ఎందుకిరాలేదా? అని ఆలోచించాడు. అంటే ఇంతకాలం తనగురువుపై తాను నమ్మకాన్ని తెచ్చుకోలేదు, పెట్టుకోలేదని ఆ శిష్యుడు గ్రహించాడు. ఇకతన రోచనీయమని గూడా తెలుసుకున్నాడు. ఇకతన బాధ్యత, బరువుఅంతా గురుపై నమ్మకంతో వుంచుకునేందుకు సంసిద్ధుడయ్యాడు. ఆ శిష్యుడైన కువలయానందు ఇటువంటి ఆలోచనలే సద్గురు ను సంపూర్ణంగా అర్ధం చేసుకోవటానికి ఉపకరిస్తాయి.

గోస్వామి రెండవ కుమార్తె జబ్బుపడ్డది. మంచంలోనే గడుపుతోంది. ఆమెను చూడటానికి అమ్మమ్మ కూడా వచ్చింది. ఒక రోజునన వైద్యుడు ఆమెను పరిశీలించి, పెదవి విరిచి వెళ్లిపోయాడు. ముందు హాలులో విజయకృష్ణగోస్వామి తో మాట్లాడేందుకు కొందరు వచ్చారు. వారితో గోస్వామి సంభాషిస్తున్నాడు. అక్కడ ప్రక్కగదిలో ఆయన కుమార్తె వద్ద ఉన్న అమ్మమ్మ ముందుగదిలో ఉన్న గోస్వామి దగ్గరకు వచ్చి**" చూడు ప్రక్కగదిలో నీ బిడ్డ చివరిక్షణాలలో ఉంటే,ఇంత నిర్ధాక్షిణ్యంగా ఇక్కడ ఎలా కూర్చున్నారు?"** అని అడిగింది. నా కుమార్తె పరిస్థితి తెలుసు. ఇప్పుడు ఆమెను తీసుకుపోవటానికి గోపాలుని ఇష్టసఖులు వచ్చారు. ఆమె వారి తో వెళ్ళిపోవటానికి తయారుగా ఉన్నది. ఇంకా,నేను నా గురుదేవుల అనుమతి కోసం చూస్తున్నాను. కొంచెంసేపయిన తర్వాత విజయకృష్ణుల కుమార్తె నుదిటి మీద తన కుడి పాదాన్ని ఉంచారు. ఆమె వెంటనే శరీరాన్ని విడిచి గోపాలకృష్ణుని ఇష్టసఖులతో వెళ్లిపోయింది ఆమె సుఖం నుండి కాంతి బయటకు వచ్చింది. దీనిని అందరూ గమనిస్తున్నారు.

కొంతకాలం తరువాత విజయకృష్ణ గోస్వామిపూరికి వెళ్ళారు. ఈయన చివర ఊపిరి వరకు వైష్ణవాన్ని గతంలో నాలాగా పతాక స్ధాయిని చేర్చటానికి ప్రయత్నించారు.అసలు ఆయన జీవిత మే ఒక గొప్ప ఉదాహరణ. వైష్నవాన్నుండి బ్రహ్మసమాజానికి, బ్రహ్మసమాజాన్నుండి వైష్ణవంలోనికి వచ్చి స్ధిరపడడం కన్పిస్తుంది. ఎన్నో తరాల ముందు చైతన్యులు భూమిపైఅవతరించటానికి కారకులైన విజయకృష్ణ గోస్వామి పూర్వీకుడైన ప్రభు అద్వైతాచార్యులు తిరిగి సంకీర్తనలై భవాన్ని, తనవారసుడైన విజయకృష్ణ గోస్వామి చేతనే ఆ పనినిచేయించటం చైతన్య మహాప్రభు లీలలలో నొకటి! విజయకృష్ణగోస్వామి మార్చి1893లో చైతన్యునిలో లీనమయ్యారు.

*సంపూర్ణం.*

**మనసులో ఒకటి,పైకి మాట్లాడేది మరొకటి, అందుకే మనిషి మనిషికి మధ్య విభేదాలు వస్తున్నాయి.**

మహిళాపేజి

# తులసిమొక్క



రోజులో 22 గంటల పాటు ఆక్సిజన్(ప్రాణవాయువు) ను విడిచి పెడుతుందని పరిశోధనలో తేలింది. అందుకే జపాన్‌లోని ఇంటిలోనూ తులసి మొక్కలు పెంచుతున్నారట.



ఈ మధ్య జపాన్‌లోని ప్రతి ఇంటిలోనూ తులసిమొక్కలు పెంచుతున్నారట. ఎందుకంటే జపనీయులు తులసి ప్రాధాన్యత గుర్తించారు. కాబట్టి జపాన్‌లో కూడా ప్రతి ఇంటిలో తులసి చెట్టు తప్పక పెంచుతున్నారు. ఇంతకీ ఏమిటా ప్రాధాన్యత అంటారా? అదేంటో చూద్దాం.తులసి లక్ష్మి స్వరూపం. తులసిచెట్టు దగ్గర చేసే ప్రాణాయామం, ధ్యానం, యోగా మరిన్ని మంచి ఫలితాలని ఇస్తాయని శాస్త్రం చెబుతోంది.

మనపూర్వీకులు దేనినైనా పూజించండి అంటే, అందులో ఆధ్యాత్మిక, ఆరోగ్య, వైజ్ఞానిక కారణాలు తప్పకుండా ఉంటాయి. మనకు అవి తెలియవి, అంతే. తులసి గురించి ఒక నాలుగు మాటలు చెప్పుకుందాం.

సాధారణంగా అన్ని మొక్కలు, చెట్లు ఉదయం మొత్తం కార్బన్-డై-ఆక్సయిడ్ పీల్చుకుని, ఆక్సిజన్ వదులుతాయి.రాత్రి సమయంలో ఉదయం తాయు పీల్చుకున్న కార్బన్-డై-ఆక్సయిడ్ మొత్తాన్నీ పర్యావరణంలోనికి విడిచి పెడతాయి. "కానీ తులసి మాత్రం రోజులో 22 గంటలపాటు ఆక్సిజన్ (ప్రాణ వాయువు) ను విడిచిపెడుతుందని పరిశోధనలో తేలింది".వృక్షజాతిలో మరే మొక్కకు ఈ ప్రత్యేకత లేదు. తులసి ఔషధగని. తులసిలో ప్రతి భాగం ఆయుర్వేద చికిత్సలో వాడుతారు.

"తులసికున్న ఘాటైన వాసన కారణంగా తులసి వాసన వ్యాపించినంత మేర ఈగలు,దోమలు,పాములు రావు". అందుకే మనం సంప్రదాయంలో ఇంటి ముందు, వెనుకా కూడా తులసి మొక్కను పెట్టి పూజించమన్నారు. ఫలితంగా ఇంట్లోకి పాములు రాకుండా ఉంటాయి." తులసిలో ఉన్న ఔషధగుణాల వల్ల గొంతులోని కఫం కరిగిపోతుంది. తులసి ఎంత గొప్పదంటే తులసి వనంలో పెట్టిన శవం తొందరగా చెడిపోదని మన ఆయుర్వేద గ్రంధాలు చెప్పాయి. దీన్ని ఆధునిక శాస్త్రవేత్తలు కూడా అంగీకరించారు. ప్రపంచాన్ని హడలుగొట్టిన స్వైన్ ఫ్లూ భారత్‌తో స్వైరవిహారం చేయకుండా అడ్డుకున్నది తులసి మొక్కేనని తేలింది. ఎందుకంటే, తులసి గాలి కారణంగా జనంలో స్వైన్‌ఫ్లూను తట్టుకునే రోగనిరోధక శక్తి పెరిగిందట.

ఏ ఇంట్లో అధికంగా తులసిమొక్కలు ఉంటాయో, ఆ ఇంట్లో జనం ఆరోగ్యంగా ఉంటారు. తులసి చెట్టు కాలుష్య ప్రభావాన్ని తగ్గిస్తుంది. తాజ్‌మహల్ కాలుష్యం బారినపడి మసకబారకుండా ఉండడం కోసం, తాజ్‌మహల్ పక్కనే, లక్ష తులసి మొక్కల వనాన్ని ప్రత్యేకంగా పెంచారు.

అంతకంతకూ పెరిగిపోతున్న ఈ కాలుష్య జీవనంలో కనీసం మనిషి ఒక తులసి మొక్కైనా పెంచాలి. నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిన్ వ్యాప్తిని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. తులసి ఆకులు నీటిలోని ఫ్లోరోసిస్ వ్యాప్తిని తగ్గిస్తాయని ఈ మధ్యే ధృవీకరించారు. మనం పెరటి తులసిని సక్రమంగా వాడుకుంటే, రూపాయి ఖర్చు లేకుండా అనేక మంది జీవితాల్లో వెలుగు నింపవచ్చు. ఇది తులసి మహాత్మ్యం.

***ఇంకెందుకు ఆలస్యం ఇన్ని ఔషధ గుణాలు ఉన్న తులసి మొక్కని ఈ రోజే మన ఇంట్లో నాటుదాం.....***

# జపాన్ డాక్టర్ల పరిశోధన.... ఆరోగ్య యజ్ఞం సంపూర్ణ ఆరోగ్యానికి సిరి ధాన్యాలు!

గోరువెచ్చని నీరు 100శాతం శ్వాస సంబంధిత వాయధులను, తలనొప్పి,లో'బిపి',కీళ్ళనొప్పులు,హార్ట్‌బీట్,కొలెస్ట్రాల్ పెరుగుదలను,ఆస్తమ, పొడిదగ్గు, బ్లాక్ అయిన నరాలు, కడుపు, కంటి,చెవి,గొంతు ంబంధిత వ్యాధులన్నిటిని నయం చేయగలవు.

**గోరువెచ్చని నీరు ఎలా త్రాగాలి?**

ఉదయం పరగడుపున 5 గంటలకు 4 గ్లాసుల గోరువెచ్చని నీరు త్రాగాలి 45 నిమిషాల వరకు ఏమి తినకూడదు.

మీరు 4 గ్లాసుల నీళ్ళు ఒక్కసారే తాగలేకపోతే మొదట 1 గ్లాసు, తర్వాత గ్లాసులు ఇలా మెల్లగా అలవాటు చేసుకోవాలి.

**గోరువెచ్చని నీరు త్రాగేవారికి ప్రయోజనాలు**

డయాబెటిస్ –30 రోజులలో
బి.పి. –30 రోజులలో
కడుపు సంబంధిత –10రోజులలో
అన్నిరకాల క్యాన్సర్లు– 9 నెలలలో
నరాల బ్లాకులు– 6 నెలలలో
మూత్ర సంబంధిత–10 రోజులలో
గొంతు, చెవి, కంటి, ముక్కు–10 రోజులలో
స్త్రీల ఋతుక్రమం–15 రోజులలో
తలనొప్పి/మైగ్రేన్ నొప్పి –3 రోజులలో
1.హై.బి.పి. –30 రోజులలో
2. కొలెస్ట్రాల్ –4 నెలలలో
3.ఆస్తమా –4 నెలలలో

**కూల్ వాటర్ ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం**

యుక్త వయస్సులో ఉన్నప్పుడు దాని ప్రభావం తెలియదు, వయసు పెరుగుతుండే కొద్దీ తెలుస్తుంది.

**కూల్ వాటర్ మరియు కూల్ డ్రింక్స్ హార్ట్‌ఎటాక్‌కి ముఖ్య కారణం.**

**కూల్‌వాటర్ లివర్ సమస్యలు తెస్తుంది.**

వాటర్‌బాటిల్స్, ఐస్‌క్రీములు మీ కుటుంబీకులకు అలవాటు చేయకండి.

**ఆధునిక రోగాలను సిరి ధాన్యాలతో రూపు మాపుదాం!! మీరు ఆరోగ్యాన్ని ఆశిస్తుంటే..........**

నిత్యం వాకింగ్ చెయ్యండి, రాగి పాత్రలో నీరు త్రాగండి.
రిఫైండ్ ఆయిల్స్ మానివెయ్యండి, గానుగ నూనె వాడుకోవాలి, దీనిని ఒక జీవన విధానంగా చేసుకోవాలి.
ముఖ్య ఆహారంగా బియ్యం/గోధుమ మానివేసి ,
ఈ ఐదు సిరి ధాన్యాలను తినటం ప్రారంభించండి.
రోజుకు ఒక రకం సిరి ధాన్యాన్ని మూడు పూటలూ, మీకు నచ్చిన రీతిలో వండుకోండి,కానీ, రోజుకు ఒక రకం సిరి ధాన్యాన్ని మాత్రమే ఉపయోగించండి.
వారానికి ఒకసారి 1 నువ్వుల ఉండ లేదా దోరగా వెయించిన ఒక చెంచాడు నువ్వులు తినండి.
ఈ సిరి ధాన్యాలను, కషాయాలను ఒక పద్ధతి ప్రకారం నిత్యం తీసుకుంటే కేన్సర్‌ని కూడా జయించవచ్చును.
మీరు వాడుతున్న మందులు వాడుతూ, మీకున్న సమస్యకు సరిపడే సిరి ధాన్యాలను, కషాయాలను వాడితే, కొంత కాలంలో మందులు మానివేస్తారు.
సిరిధాన్యాలతో రోగరహిత, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం!

**పంచరత్న సిరిధాన్యాల విశేష గుణాలు:–**

ఈ సిరిధాన్యాలు, చిరు ధాన్యాలు కావు, ప్రకృతి ప్రసాదించిన అద్భుత సహజ ఆహార ధాన్యాలు.వీటిని వాడుతూ ఎవరైనా కానీ నెలల నుంచి 2సంవత్సరాలలో వారి వ్యాధిని నిర్మూలించుకోవచ్చు . సిరిధాన్యాలు పోషకాలను అందిచటమే కాకుండా, రోగ కారకాలను శరీరంలో నుంచి తొలగించి, దేహాన్ని శుద్ధిచేస్తాయి. తరతరాల సంకరం, విచ్చలవిడిగా వాడుతున్న ఎరువులు, పురుగు మందులవల్ల వరి, గోధుమలు తమ సహజత్వాన్ని కోల్పోయి, మనకు రోగకారకులుగా మారాయి.

**ఏ సిరిధాన్యం ఏయే వ్యాధులను తగ్గిస్తుంది?**

**1.కొర్రలు:**నరాల శక్తి, మానసిక ధృడత్వం, ఆర్థ్రయిటిస్, పార్కిన్‌సన్, మూర్ఛరోగాల నుండి విముక్తి.
**2.అరికలు:** రక్త శుద్ధి రక్తహీనత, రోగనిరోధక శక్తి, డయబిటిస్, మలబద్ధకం, మంచినిద్ర.
**3.ఊదలు:** లివరు, కిడ్నీ, నిర్నాల గ్రంధులు(ఎండోక్రెయిన్ గ్లాండ్స్) కొలెస్టరాల్ తగ్గించడం, కామెర్లు.
**4.సామలు:** అండాశయం, వీర్యకణ సమస్యలు, పిసిఓడి, సంతానలేమి సమస్యల నివారణ.
**5. అండు కొర్రలు:** జీర్ణాశయం, ఆర్థ్రయిటిస్, బి.పి. థైరాయిడ్, కంటి సమస్యలు, ఊబకాయ నివారణ.

ఏ ఆహార పదార్ధ గుణగణాలైనా దానిలో ఉండే ఫైబర్, కార్బో హైడ్రేట్‌ల నిష్పత్తిని బట్టి నిర్ణయింపబడుతుంది. వీటి నిష్పత్తి 10 కంటే తక్కువ ఉండే రోగాలను తగ్గించ గలిగే శక్తి ఉన్న ఆహారం కింద లెక్క ఈ సిరిధాన్యాలలో ఈ నిష్పత్తి 5.5 నుంచి 8.8 వరకు ఉంటుంది. వరి బియ్యంలో ఆ నిష్పత్తి 385ఉంటుంది. ముడి బియ్యం, గోధుమలలో కూడా ఈ నిష్పత్తి పెద్దగా తేడా లేదు.

రెగ్యులర్ చిన్నారుల పేజి

# శ్రీకృష్ణలీలలు-యమళార్జున భంజనమ్

శ్రీమద్భాగవతములోని కథ



అల్లరి నల్లనయ్య తల్లిమీద కినుకబూని దధిభాండమును పగులగొట్టాడు. పొరుగంటిలో దూరి ఱోలు తిరగవేసి దానిమీదకెక్కి ఉట్టిమీదనున్న వెన్నను తీసి ఒక కోతికి ఇచ్చాడు. ఇటువంటి అల్లరి పనులు చేస్తున్న దొంగను చూచి యశోద " కన్నయ్య! నీవింతవరకూ ఎవరికి చిక్కలేదనీ ఎవరూ ముద్దుమోము చూచి నిన్ను శిక్షించలేదని బొత్తిగా అదురూ బెదురూ లేకుండా అల్లరి పనులు చేస్తున్నావు. ఇవాళ ఎలా తప్పించుకుంటాలో చూస్తాను" అని అన్నది. బెత్తం తెచ్చి కొడుకును బెదిరించడానికి వచ్చిన యశోద తన మదిలో ఇలా అనుకున్నది " ఇతడు పసివాడుఅనుకొందామంటే కనీవినీ ఎఱుగని అత్యద్భుత కార్యాలు చేస్తున్నాడు. బెదిరించి బుద్ధులు నేర్పుదామనుకుంటే తనంతట తీనే బుద్ధిగా ఉంటున్నాడు. అలాగని వీడు చూడని చోటులేదు ఎక్కరలేని విషయములేదు. భయము అంటూ ఒకటుందని వీడికి తెలీనేతెలియదు. నాన్నా! సాహసాలు మానరా! ప్రమాదమురా!అని చెప్పినా వినడు". ఇలా పరిపరి విధాల తలచి ఆ యశోద చివరికి " అతి గారాబము చేస్తే పిల్లలు బాగా చెడిపోతారు. అప్పుడప్పుడు నయానో భయానో మంచి గుణాలు అలవాటు చేయాలి. దుడుకుగల పిల్లలకు దండోపాయమే మంచిది" అనుకుని ఆ మాయలయ్యను బెత్తంతో జళిపించింది.

శ్రీకృష్ణుడు భయపడినట్టు నటించి ఱోలు మీదనుంచి అందెలు ఘల్లుఘల్లుమని మ్రోగుతుండగా అతివేగముగా పారిపోయాడు. ఆ తల్లి బాలకృష్ణుని వెనకాల పరుగులెట్టింది. తనను పట్టుకోలేక అలసిపోయిన తల్లిని చూసి జాలిపడి ఆ పరమాత్మ ఆమెకు దొరికిపోయాలడు! పరమయోగీశ్వరులకు సంయములకు మునులకు దొరకని ఆ భగవంతుడు భక్తురాలైన యశోదకు దొరికిపోయాడు. కన్నతండ్రిని పట్టుకున్నదే కానీ కొట్టడానికి చేతులు రాలేదు ఈ తల్లికి. యశోదాదేవి శరీరము స్వభావముకూడా పువ్వువలె మెత్తనివి. బిడ్డ మీద జాలితో దండించలేక త్రాటితో ఱోకటికి కట్టివేయాలనుకొన్నది. ఒక పెద్ద త్రాడు తీసుకువచ్చి ఆ బాలకృష్ణుని గట్టిగా కట్టబోయింది. కాని ఆ త్రాడు రెండంగుళాలు తక్కువయ్యింది. మరొక త్రాడు దానికి జతచేసినా మళ్ళీ రెండంగుళాలు తక్కువైనది. యశోద ఇంటిలోనున్న త్రాళ్ళన్నీ బతచేసినా ఆ నల్లనయ్య సన్నటి నడుమును చుట్టలేకపోయింది. ముజ్జగాలు దాగివున్న ఆ చిరు బొజ్జను కట్టుట ఎవరితరము? అలసిపోయిన తల్లిపై జాలిపడి నందకిశోరుడు కట్టబడిపోయాడు. భక్తులకు పట్టుబడినట్టుగా భగవంతుడు జ్ఞానులకుగానీ మౌనులకుగానీ దానపరులకుగానీ యోగీశ్వరులకుగానీ పట్టుబడడుగదా!

యశోదాదేవి శ్రీకృష్ణుని ఇలా ఱోటికి కట్టివేసి ఇంటిపనులలో మునిగిపోయింది. బాలకృష్ణుడు ఆ ఱోలు ఈడ్చుకుంటూ పెరట్లో చాలాకాలముగా శాపగ్రస్తులై మద్దిచెట్లుగా ఉన్న నలకూబర మణిగ్రీవుల దగ్గరకు వెళ్ళి వారిని కరుణించదలచి ఆ రెండు చెట్ల మధ్యనుంచి రోటిని లాక్కుంటూ వెళ్లాడు. దానితో ఆ యమళ అర్జున వృక్షాలు కూలిపోయినాయి. అందునుంచి దిఙ్మండలము ప్రకాశింపచేయు ఇద్దరు అగ్నితుల్యులగు దివ్య పురుషులు వచ్చి స్వామిని స్తుతించి అతని అనుజ్ఞతీసుకుని కర్తవ్యోన్ముఖులై వెళ్ళిపోయారు.


**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.**
**జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన**
**వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**



# ఆగష్టు నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (దైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



